# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 20 | మార్చి | 2025 | పేజీలు : 19


## బడ్జెట్ సంబంధిత సమాచారంతో సిద్ధంగా ఉండండి

నగర మేయర్ గుండు సుధారాణి

కమిషనర్ తో కలిసి బడ్జెట్ అంచనా లపై సమీక్ష

2లో



# ఆరు గ్యారెంటీలకు జై...



- ఎస్సీ సంక్షేమానికి పెద్ద పీట
- రైతుభరోసా కు 18 వేల కోట్లు
- ఇండస్ట్రీయల్ కారిడార్
- ఆరోగ్య శ్రీ పరిమితి రూ. 10 లక్షలకు పెంపు
- ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా స్కూల్
- సంక్షేమ వసతి గృహాల్లో కామన్ డైట్ స్కీం
- సంక్షేమ బడ్జెట్ అంటున్న కాంగ్రెస్
- రాష్ట్ర బడ్జెట్ పై మిశ్రమ స్పందన

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మార్చి 19, మేజర్ న్యూస్ సూర్య: ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్ లో ఆరు గ్యారెంటీలకు పెద్ద పీట వేశారు. వ్యవసాయానికి 24 వేల కోట్లుకు పైగా నిధులు కేటాయించామని, ఎస్సీ సంక్షే మానికి భారీ మొత్తంలో నిధులు కేటాయించామని ముందు నుంచి తమ పార్టీ దళితుల కోసం పెద్ద పీట వేస్తుం దని చెప్పుకొచ్చిన డిప్యూటి సీఎం ఈ బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించారు. చేయూత పింఛన్లకు, రాజీవ్ ఆరోగ్యశ్రీకి, గ్యాస్ సిలిండర్ రాయితీకి, ఇందిమ్మ ఆత్మీయ భరోసా, విద్యుత్ రాయితీ కోసం, రాజీవ్ యువ వికాసం కోసం బడ్జెట్ లో నిధులు కేటాయించారు. అయితే మిగతా 2లో..



## మైనార్టీ అభివృద్ధి కోసం

# ప్రత్యేక కార్యాచరణ

- ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలి
- రంజాన్ చాలా గొప్ప పండుగ
- ముస్లిమ్ సోదరులకు అడ్వాన్స్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క



ములుగు సూర్య ప్రతినిధి, మార్చి 19, మేజర్ న్యూస్ సూర్య: మైనార్టీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించిందని, ముస్లింల కోసం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం లీలా గార్డెన్లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శభరిష్ లు పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం ప్రత్యేక మిగతా 5లో..



## కొడవటంచ పరిసరాల్లో దుర్గంధం

- నీరు నిలిచి ఉన్న చోట దుర్వాసన
- చెత్త ప్లాస్టిక్ తరలించకుండా అక్కడే దహనం చేసిన పారిశుద్ధ్య సిబ్బంది
- భక్తులు విడిది చేసిన చోట భారీగా ప్లాస్టిక్, వ్యర్థాలు
- మొక్కుబడిగా బ్లీచింగ్ చల్లి వదిలేసిన సిబ్బంది
- దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్న భక్తులు
- ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి వ్యర్థాలను తరలించాలని గ్రామస్థుల విజ్ఞప్తి

7లో

# ఆరు గ్యారెంటీలకు జై...



మొదటి పేజీ తరువాయి..

కాంగ్రెస్ సర్కార్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై మిశ్రమ స్పందన వ్యక్తం అవుతుంది రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి , ఆర్థిక శాఖ మంత్రి మల్లు భ ట్టి విక్రమార్క బుధవారం అసెంబ్లీ లో పూర్తి స్థాయి వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఇది రైతులు, పేదలు, బడుగు , బలహీన వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రూపొందించిందని కాంగ్రెస్ అంటోంది. ఇది అవాస్తవిక బడ్జెల్ అని గొప్పలు చెప్పుకోవడం తప్పిస్తే ఇందులో ఏమి లేదని బీఆర్ ఎస్, బిజేపి విమర్శిస్తుంది. సంక్షేం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశ పెట్టినట్లు ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు.

## రైతు భరోసాకు 18 వేల కోట్లు...

బడ్జెట్ లో రైతు భరోసా కు 18000 కోట్లు కేటాయించినట్లు భట్టి తెలిపారు. సన్న వడ్లకు క్వింటాకు రూ. 500 బోనస్ తో 40 లక్షల ఎకరాల్లో సన్న వడ్లసాగు విస్తరణ, ధాన్యం కొనుగోలు కేంద్రాల సంఖ్య పెంపు, అయిల్ ఫామ్ సాగుకు టన్నుకు 2వేలుఉ అదనపు సబ్సిడి , వడ్ల బోనస్ కింద రైతులకు 1, 206 కోట్లు చెల్లిం చినట్లు తెలిపారు.

## ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల కు పెంపు...

ఆరోగ్య శ్రీ పరిమితి 5 లక్షల నుంచి 10 లక్షల కు పెంచినట్లు చెప్పారు. కొత్తగా 1,835 వైద్య చికిత్సలు ఆరోగ్య శ్రీలో చేర్చినట్లు తెలిపారు. దీంతో పేద కుటుంబాలకు ఆరోగ్య శ్రీ లబ్ది చేకూరుతుంది. ఆరోగ్య శ్రీ ప్యాకేజీల ఖర్చు ను 20 శాతం పెంచామని తెలిపారు. వైద్య కళాశాలకు భారగా నిధులు కేటాయించినట్లు తెలిపారు.

## ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా స్కూల్ ...

ప్రతి నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటి సీఎం బడ్జెట్ ప్రసంగం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఐఐటీ, జేఈఈ ,నీట్ కోచింగ్ తో పాటు ఉచిత వసతులు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి రూ. 11,600 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

## చేయూత పెన్షనర్ల కు రూ. 14, 861 కోట్లు చేయూత

పింఛన్ల కు రూ. 14, 861 కోట్లు, రాజీవ్ ఆరోగ్య శ్రీ కి 1,143 కోట్లు, గ్యాస్ సిలిండర్ రాయితీకి 723 కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 600 కోట్లు, విద్యుత్ రాయితీ కోసం 11 ,500 కోట్లు, రాజీవ్ యువ వికాసం కోసం 6వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

## డ్వాక్రాలకు వడ్డీ లేని రుణాలు...

డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు అందించనున్నట్లు డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. 1,511 కోట్లు, ఎస్డిఎఫ్, సిడిపి ఫండ్స్ 3,300 కేటాయించట్లు చెప్పారు. డ్వాక్రా సంఘాల మహిళలందరికి ఉపాధితో పాటు ఆర్థికంగా బలోపేం అయ్యే కార్యక్రమాలకు ప్రభుత్వం ఊతమిస్తోందన్నారు.



### బడ్జెట్ సంబంధిత సమాచారంతో

# సిద్ధంగా ఉండండి

### నగర మేయర్ గుండు సుధారాణి

### కమిషనర్ తో కలిసి బడ్జెట్ అంచనా లపై సమీక్ష

వరంగల్ టౌన్ ,మార్చి 19 మేజర్ న్యూస్ సూర్య: బడ్జెట్ సంబంధిత సమాచారంతో అధికారులు సిద్ధంగా ఉండాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.నేడు (గురువారం) 2024-25 కు సంబంధించిన బడ్జెట్ సమావేశం నిర్వహణ దృష్ట్యా బుధవారం ప్రధాన కార్యాలయం లో కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి బడ్జెట్ అంశాల పై మేయర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అధికారులు ఆదాయ వ్యయాలపై అవగాహన కలిగి ఉండి సభ్యులు అడిగే అంశాలకు సమాధానం ఇచ్చే విధం గా సంబంధిత విభాగాల ఆర్థిక అంశాలు కేటాయింపులపై అధికారులు సిద్ధంగా ఉండాలని మేయర్ అభిప్రాయపడ్డారు. కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా, సెక్రటరీ అలివేలు ,బయాలజిస్ట్ మాధవ రెడ్డి, ఇన్చార్జి సి పి రవీందర్, రాడేకర్ హెచ్ ఓ లు రమేష్, లక్ష్మారెడ్డి ,ఎం హెచ్ ఓ డా. రాజేష్ ,ఈ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

### మైనార్టీ అభివృద్ధి కోసం

# ప్రత్యేక కార్యాచరణ

మొదటి పేజీ తరువాయి..

ప్రార్థనలు నిర్వహించిన అనంతరం మంత్రి సీతక్క ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ముస్లిం సోదరులను అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారని, ముఖ్యంగా పలు రంగంలో ప్రతిభ చాటిన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని చెప్పారు. ప్రభుత్వం కలిపిస్తున్న అవకాశాలను అన్ని వర్గాల ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముస్లింలకు రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైనదని, నెలరోజులపాటు ఉపవాస దీక్షలు చేయడం చెప్పుకోదగ్గ విషయమని కొనియాడారు. కార్యక్రమములో అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డీఓ వెంకటేష్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, డి పి ఆర్ ఓ రఫీక్, డి పి ఓ దేవ్ రాజ్, ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం మతస్తులు, తదితరులు పాల్గొన్నారు.









## మృతుల కుటుంబాలకు నివాళులు అర్పించిన టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు



పర్వతగిరి (మార్చి 19) సూర్య న్యూస్: వర్ధన్నపేట నియోజకవర్గ పంథిని గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి బొంపెల్లి సోమేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి అంతిమ యాత్రలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు.అనంతరం ఐనవోలు మండల కేంద్రానికి చెందిన ఎరుకల బుచ్చమ్మ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని చైర్మన్ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణి



జఫర్ గడ్, మార్చి 19 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని తిడుగు గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తిడుగు గ్రామ యువత ఆద్వర్యంలో బుధవారం 10వ, తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్షల మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, అలాగే గ్రామానికి పేరు తీసుకు రావాలని కోరారు.అలాగే గ్రామ ప్రముఖులు గోపు ప్రభాకర్ మాట్లాడుతూ ఇదే విధంగా ప్రతి యేటా పాఠశాలకు పరీక్ష మెటీరియల్ వితరణ గ్రామ యువత ఆద్వర్యంలో జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ యువత, కాకతీయ యూనివర్శిటీ న్యాయ విద్యార్థులు గడేసందు స్టాలిన్, స్వేరోస్ జనగామ జిల్లా అధ్యక్షులు మాదారపు విజయ్ కుమార్, జట్టి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

### పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



మల్హర్, మార్చి 19 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్ లో పిఎం శ్రీ పథకం ద్వారా పాఠశాలలో కొనసాగుతున్న పనులను బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. పాఠశాల మొదటి అంతస్తులో నిర్మిస్తున్న సైన్స్ ల్యాబ్, మరుగుదొడ్ల నిర్మాణం పనులను ఆర్ఓ ప్లాంట్ ను పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. మొదటి అంతస్తులో కిటికీ డోర్స్, గ్రిల్స్ తలుపులు ఏర్పాటు చేయాలని కోరగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఎం శ్రీ పథకం ద్వారా పాఠశాలలో కొనసాగుతున్న పనులలో వేగం పెంచాలని నాణ్యమైన సామగ్రిని ఉపయోగించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. వచ్చే విద్యాసంవత్సరంలో విద్యార్థుల అడ్మిషన్లను పెంచేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్ రావు, తహసీల్దార్ రవి కుమార్, ఎంపీడీవో శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.






## సునీత విలియమ్స్ కు స్వాగతం పలికిన గీసుగొండ హైస్కూల్ విద్యార్థులు

గీసుగొండ మార్చి 19 మేజర్ న్యూస్ (సూర్య)భారతీయ సంతతికి చెందిన వ్యోమగామి సునీత విలియమ్స్ సురక్షితంగా భూమిమీదకు చేరిన సందర్భంగా జడ్.పి.హెచ్.ఎస్ గీసు గొండ విద్యార్థులు ప్లైకారడ్స్ తో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ పట్టాభి మాట్లాడుతూ 9నెలల సుధీర్ఘ కాలం వివిధ పరిశోధనల నిమిత్తం అంతరిక్షంలో ఉండి,నేడు దిగ్విజయవంతంగా తిరిగి భూమిపైకి చేరుకున్న సునీత విలియమ్స్ భారత సంతతికి చెందినవారు కావడం మనందరి గర్వకారణం అని పేర్కొన్నారు. ఆమె స్ఫూర్తితో తమ పాఠశాల విద్యార్థులు చక్కగా చదువుకొని ప్రపంచ స్థాయి గుర్తింపు పొందాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎం.పట్టాభి, ఉపాధ్యాయలు విటోభా,పద్మ, అరుణశ్రీ, వెంకట్రావు, శ్రీనివాస్, జ్యోత్స్నప్రభ ,రవిచందర్,సబిత, ప్రవళిక , బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మారం హైస్కూల్ లో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు




గీసుగొండ మార్చి 19 మేజర్ న్యూస్ (సూర్య)ధర్మారం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వై.సాంబయ్య అధ్యక్షతన 9వ తరగతి విద్యార్థులు, 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వై.సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా మంచి మార్కులు సాధించాలన్నారు.విద్యార్థులందరూ తమ జీవితంలో ఉన్నతస్థితికి చేరుకోవాలని,పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించి వారి తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.కార్యక్రమంలో 9వ తరగతి ఉపాధ్యాయులైన ఎం.శ్రీరామ్ రెడ్డి, ఏం.బాబు,పదవ క్లాస్ టీచర్స్ మాధవి, జలీల్,పద్మలత,సారథ్యంలో వీడ్కోలు సమావేశము ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఆర్.కుమారస్వామి ,పి.సాంబయ్య, ఏం. బాలరాజు కే.కృష్ణ,ఏం .మల్లయ్య, టి.సూరయ్య ,మల్సూర్,సీతారాములు, నసిరుద్దీన్, కే.కుమారస్వామి,సిహెచ్.కుమారస్వామి, ఎస్.సుధా రాణి, జె.భారతి, జి.రాజు, డ్రాయింగ్ మాస్టర్ జి.లక్ పతి, ఒకేషనల్ రాజు పాల్గొన్నారు.

# చదువు పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలి

### రోళ్లకల్ ప్రిన్సిపల్ రాములు

పర్వతగిరి (మార్చ్ 19)సూర్య న్యూస్: ఆర్డిఎఫ్ రోళ్లకల్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. 10వ తరగతి పరీక్ష లు రాసే విద్యార్థులకు కూస రాజు ఎగ్జామ్స్



పాడ్స్ మరియు పెన్నులు, అలాగే కొండపెల్లి శ్రీనివాస్ విద్యార్థులం దరికి చేతి గడియారలు డొనేట్ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల






ప్రధానోపాధ్యాయుడు భాషబోయిన రాములు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆత్మ న్యూనత భావనకు లోను కాకుండా పరీక్షలను రాయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చదువు పట్ల ఆసక్తిని పెంపొందించుకొని సంబంధిత సబ్జెక్టులలో నిష్ణాతులు కావాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ హెచ్ఎం ఇ. రమేష్ ప్రైమరీ ఇంచార్జ్ జె. బాలరాజు మరియు పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొని, విద్యార్థులందరికి ఆశీస్సులు మరియు అభినందనలు తెలిపారు.

# వేసవికాలం దృష్ట్యా జిల్లాలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి



**వడదెబ్బ, ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

**క్షేత్రాస్థాయిలో ప్రజలకు విస్తృత ప్రచారం కలిగించాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి, మార్చి 19,మేజర్ న్యూస్ (సూర్య): ప్రస్తుత వాతావరణ మార్పులకు అనుగుణంగా జిల్లాలో తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి లతో జిల్లాస్థాయి వాతావరణ మార్పుల టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఆరోగ్య సూత్రాలు పాటిస్తు వడదెబ్బ నుండి ఎలా చర్యలు తీసుకోవాలనే పూర్తి అవగాహన కార్యక్రమాలు ప్రజలకు అర్థమయ్యే విధంగా అన్ని సాధనాల ద్వారా విస్తృత ప్రచారం కలిగించి ఎండ నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు, మున్సిపల్, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, వ్యవసాయ కూలీలు, తదితర క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న కూలీలకు సమయం లో మార్పులు చేసి వారికి కావలసిన త్రాగునీరు, ఓఆర్ఎస్ తదితర వసతులు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. జిల్లాలోని పశుసంవర్ధక శాఖ అధికారులు పశు సంపద సంరక్షణ తీసుకోవాల్సిన జాగ్రత్తలకు తెలియపరచాలని అన్నారు. అటవీ శాఖ అధికారులు అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ సంబంధిత అధికారులతో సమన్వయ పరచాలని సూచించారు.నిత్యం అగ్నిమాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.దాదాపుగా ఉదయం 11 గంటల లోపు వ్యవసాయ మున్సిపల్ గ్రామపంచాయతీ తదితర సిబ్బంది విధులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని,జిల్లా వ్యాప్తంగా ఓఆర్ఎస్, తదితర మందులు ముందస్తు గా సిద్ధం చేసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. బస్టాండ్, రైల్వే స్టేషన్స్, జన సంద్రాలు కలిగిన ప్రదేశాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేసి ఎండ దెబ్బ వలన ఎవరికి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.వాతావరణ మార్పుల నివేదిక ప్రతినిత్యం జిల్లా అధికారులు సంబంధిత సిబ్బందికి తెలియపరచాలని సూచించారు.ఈ సమావేశం అనంతరం ఎండ దెబ్బ నివారణ చర్యలు తీసుకోవలసిన జాగ్రత్తలపై కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్,తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డి ఏ ఓ విజయనిర్మల, ఉద్యానవ, శాఖ అధికారి మరియన్న, ఉప వైద్యాధికారిని డాక్టర్ ప్రమీల, ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్లు శాంతి కుమార్, రవీందర్, నరేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## హాస్టల్ లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ, మార్చి 19 ,మేజర్ న్యూస్ సూర్య: హాస్టల్ లో విద్యార్థులకు సౌకర్యాలు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. బుధవారం హనుమకొండ నయీమ్ నగర్ లోని బీసీ సంక్షేమ హాస్టల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లో విద్యార్థులు ఎంతమంది ఉన్నారు, సౌకర్యాలు ఎలా ఉన్నాయని బీసీ సంక్షేమ అధికారి రామ్ రెడ్డి, హాస్టల్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. వంట గదిలో విద్యార్థుల కోసం తయారు చేసిన భోజనాన్ని తనిఖీ చేశారు. మెనూ చార్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశమై ఏయే కళాశాలల్లో చదువుతున్నారు, ఏయే ప్రాంతాలకు చెందిన వారు, కళాశాలలకు ఎలా వెళ్తారని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. స్టడీ అవర్స్, ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం భోజనం గురించి విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. వాటర్ సప్లై ఎలా ఉంది, ఫుడ్ కమిటీ ఉందా, కొత్త మెనూ ప్రకారం హాస్టల్ లో సదుపాయాలు అందిస్తున్నారా, ఫ్రూట్స్ ఇస్తున్నారా, ఏవైన సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అనంతరం కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ కళాశాలకు వెళ్లి వచ్చిన తరువాత హాస్టల్ వార్డెన్ అనుమతి లేనిదే బయటకు వెళ్లొద్దన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం అన్ని సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు

# బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



హనుమకొండ , మార్చి 19 మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా భీమారం పలివేల్పుల రోడ్డులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డైనింగ్ హాల్, వాష్ ఏరియాను పరిశీలించారు. స్టోర్ రూమ్ లో భద్రపరిచిన కూరగాయలు, కోడిగుడ్లు, ఇతర ఆహార పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. డైనింగ్ హాల్లో భోజనం చేస్తున్న విద్యార్థినులతో పాటు తరగతి గదుల్లో ఉన్న విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. హాస్టల్ ప్రాంగణం పరిశుభ్రంగా ఉండే విధంగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సుభాషిణి ని కలెక్టర్ ఆదేశించారు. డైనింగ్ హాల్, వాష్ ఏరియా, కారిడార్ పరిసరాలు,





కొన్ని ఆహార పదార్థాలు బాగా లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పరిశుభ్రత చర్యలు చేపట్టాలని హాస్టల్ ప్రిన్సిపల్ ను ఆదేశించారు. టాయిలెట్స్ మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు

# వందశాతం పన్ను వసూలు చేయాలి



**ప్రత్యేక కార్యచరణ తో ముందుకెళ్లండి**

**నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు**

**ప్రజలు ఆస్తి పన్నును క్లియర్ చేసి**

**మునిసిపాలిటీ అభివృద్ధికి సహకరించండి**

**కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ అర్బన్ మార్చి 19 మేజర్ న్యూస్ సూర్య: 100 శాతం పన్ను వసూలు చేయడానికి ప్రత్యేక కార్యచరణతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్ మీద మున్సిపల్ కమిషనర్, ఆర్ ఓ,బిల్ కలెక్టర్, వార్డ్ ఆఫీసర్స్ లతో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి బుధవారం జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజు కి ఎన్ని గంటలు పన్ను వసూళ్లకు కేటాయిస్తున్నారు, ఎన్ని ఇల్లు తిరుగుతున్నారు, ఎంత టార్గెట్ కి ఎంత వసూలు చేస్తున్నారు, ఎంత మందికి డిమాండ్ నోటిస్ లు ఇచ్చారు అనే తదితర అంశాల మీద క్షుణ్ణంగా కలెక్టర్ సమీక్షించారు. టాక్స్ కట్టని వారిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. నూరు శాతం ఆస్తి పన్ను వసూళ్లే లక్ష్యంగా మున్సిపల్ సిబ్బంది క్షేత్ర స్థాయి లో పని చేయాలనీ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. నేటి నుండి పన్ను వసూళ్లు ల్లో పురోగతి కనపడకపోతే సహించేది లేదన్నారు ఆస్తి పన్ను బకాయి పడిన వారి నుంచి పన్ను వసూలుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు రోజువారీగా లక్ష్యాలను నిర్ధారించుకుని ఆ లక్ష్యాలను గడువులోగా చేరుకోవాలని సూచించారు. ఆస్తి పన్ను బకాయిదారులపై మున్సిపాలిటీ చట్టం ప్రకారం చర్యలు తప్పవన్నారు. అనంతరం నీటి పన్ను,ట్రేడ్ లైసెన్స్ లక్ష్యం ఎంత ఉంది, ఇప్పటి వరకు ఎంత చేశారు అని మున్సిపల్ కమిషనర్ ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

# ఎల్.ఆర్.ఎస్. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**2020 సంవత్సరంలో అనధికార**

**లే ఔట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు**

**రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి సువర్ణ అవకాశం**

**ఈ నెల 31వ తేదీలోగా ఫీజు చెల్లిస్తే**

**25 శాతం రాయితీ**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు సూర్య ప్రతినిధి ,మార్చి 19, మేజర్ న్యూస్ సూర్య: అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు,ప్లాట్ల రెగ్యులరైజేషన్ కు 2020 సంవత్సరంలో ఎల్.ఆర్.ఎస్ రిజిస్ట్రేషన్ చేసుకున్నవారు ప్రస్తుతం ఫీజు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన వారందరూ గడువులోగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందని, ఎఫ్.టి.ఎల్, నిషేధించిన సర్వే నెంబర్లు మినహా ఎల్.ఆర్.ఎస్ 2020 కు దరఖాస్తు చేసుకున్న అందరికీ రెగ్యులరైజేషన్ రుసుము నిర్ణయించామని పేర్కొన్నారు.రుసుము ఎంత అనేది ఎవరైనా తమ సెల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి పరిశీలించవచ్చని అన్నారు. ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులు ఎవరైనా ఈనెల 31వ తేదీ లోగా చెల్లిస్తే 25 శాతం మినహాయింపు ఉంటుందని తెలిపారు. రుసుము చెల్లించిన వారి దరఖాస్తు అధికారులు పరిశీలించి రెండు రోజుల్లోనే అనుమతి మంజూరు చేస్తారన్నారు. అనధికారికంగా లేఅవుట్లు చేసి అందులో 10 శాతం ప్లాట్లను విక్రయించిన వారికి మిగతా ప్లాట్లను క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో కూడా ఎల్.ఆర్.ఎస్ రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25 శాతం రాయితీ పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నూతన ఓటర్ల నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**వరంగల్ (తూర్పు) నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి,**

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం**



వరంగల్ టౌన్ ,మార్చి 19 ,మేజర్ న్యూస్ సూర్య: నూతన ఓటర్ల నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలని వరంగల్ (తూర్పు) నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో వరంగల్ (తూర్పు)నియోజక వర్గ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ సమ్మర్ రివిజన్ ఆఫ్ ఎలక్టోరోల్స్ లో భాగంగా నూతన ఓటర్ల నమోదు కు ఫారం-6 7, 8 నమోదు గురించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్ (తూర్పు) నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రివిజన్ షెడ్యూల్ లో భాగం గా 1 ఏప్రిల్ 2025 నుండి ప్రారంభమైన ఓటరు నమోదు గురించి సమూలం గా ఆర్ ఓ వివరించారు. అదేవిధంగా ఈ సి రేషియో జనరల్ రేషియో యువ ఓటర్ల నమోదు కు తగు చర్యలు తీసుకోవాలని అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. పోలింగ్ స్టేషన్లో వారీగా ఓట్ల నమోదు తొలగింపు మార్పులు చేర్పుల గురించి శ్రద్ధ వహించి ఓటరు నమోదు శాతం పెంపునకు సహకరించాలని ఈ సందర్భం గా ఆర్ ఓ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమం లో వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, కుసుమ శ్యామ్ సుందర్ టిడిపి, హరి శంకర్ బిజెపి ,రజనీ కాంత్ వై ఎస్ ఆర్ సిపి, ఏం డి హెబ్ దుల్ల ఏం ఐ ఎం, కాంగ్రెస్, బి ఎస్ పి పార్టీ ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులను ఓటర్ జాబితాలో నమోదు చేయాలి

**జాబితా రూపకల్పనకు**

**రాజకీయ పార్టీల సహకారం తీసుకోవాలి**

**కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి19 మేజర్ న్యూస్:అర్హులను ఓటర్ జాబితాలో నమోదు చేయాలని ఓటరు జాబితా రూపకల్పన, నవీకరణకు రాజకీయ పార్టీల సహకారం తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితా పరిశుద్ధత చాలా ముఖ్యమైనదని, అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత అందరిదని ఆయన సూచించారు.గత సంవత్సరం నవంబర్ నుండి ఈ నెల 18 వరకు నూతన ఓటరు నమోదుకు ఫారం 6 ద్వారా 1040 దరఖాస్తు లు రాగా 973 విచారణ పూర్తి చేశారని, 67 పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఫారం 7 కు 859 రాగా 791 విచారణ జరిగిందని 68 పెండింగ్ లో ఉన్నట్లు తెలిపారు. చిరునామా మార్పు కు 950 దరఖాస్తులు వచ్చాయని వాటిలో 916 విచారణ పూర్తి కాగా 34 పెండింగ్ లో ఉన్నాయన్నారు. కరెక్షన్స్ కొరకు 1962 దరఖాస్తులు వచ్చాయని వాటిలో ఇప్పటి వరకు 1846 విచారణ పూర్తి కాగా 116 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల తో ఓటరు జాభితా తయారుకు రిటర్నింగ్ అధికారి ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు బూతు స్థాయి ఎజెంట్లను నియమించి జాభితా



అందచేయాలని సూచించారు. ఫారం 7 ద్వారా నోటీస్ జారీ అనంతరం మాత్రమే ఓటు హక్కు తొలగించాలని, సుమోటో గా తొలగించడానికి అవకాశం లేదని తెలిపారు. అర్హులైన ఓటర్లను జాబితాలో చేర్చడం, రెండు ఓట్లున్న ఓటర్లను తొలగించే ప్రక్రియలో రాజకీయ పార్టీలు తమ కార్యకర్తల ద్వారా సరైన ఓటరు వివరాలను అందించేందుకు ముందుకు రావాలని, ఈ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా సహకరించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్,ఇమామ్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నీతికి నిజాయితీకి మరోపేరే కడియం శ్రీహరి

**అవినీతిపరుడువి అయినందుకే కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోలేదు**

**కమిషన్లకు పదవులు పనులు అమ్ముకునే చరిత్ర నీది**

**మరోసారి కడియం విమర్శిస్తే కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్ర పరిణామాలు**

**రాజకీయ బిక్ష పెట్టిందే కాంగ్రెస్**

**నియోజకవర్గ అభివృద్ధి చూడలేకే విమర్శలు**



జఫర్ గడ్, మార్చి 19 మేజర్ న్యూస్ సూర్య: నీతికి నిజాయితీకి మరో పేరే కడియం శ్రీహరి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల ఐలయ్య, పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, డిసిసి ప్రధాన కార్యదర్శి అన్నెబోయిన బిక్షపతి, జిల్లా నాయకులు రాజేష్ నాయక్ లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రామాలయం ఆవరణలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎనిమిది వందల కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి సభకు వచ్చిన జనాన్ని చూసి తాటికొండ రాజయ్యకు భయం పట్టుకుందని అందుకే సీఎం సభ సక్సెస్ కాలేదని పిచ్చి పట్టిన వారిలా మాట్లాడుతున్నాడని విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం మంత్రుల చుట్టూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చుట్టూ కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ చుట్టూ కాలుఅరిగేలా తిరిగిన న రాజయ్య ను అవినీతిపరుడు అనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ నాయకత్వం ఆయన్ను పార్టీలో చేరిన చేర్చుకోలేదని అన్నారు. నీతి నిజాయితీలకు మరో పేరైన కడియం శ్రీహరి తన సొంత ఇమేజ్ తోనే ఎమ్మెల్యేగా గెలిచాడని గుర్తు చేశారు. ఏ రోజు ఎలాంటి పనులకు, పదవులకు కార్యకర్తల వద్ద రూపాయి కూడా తీసుకొని నిజాయితీపరుడు కడియం శ్రీహరి అని వారు అన్నారు. నీలాగా పైసలకు సామాన్య కార్యకర్తలని చూడకుండా నీకోసం పనిచేసే నాయకులు అని చూడకుండా పార్టీ పదవులకు, నామినేటెడ్ పదవులకు, దళిత బందుకు, అభివృద్ధి పనులకు పైసలకు అమ్ముకున్న చరిత్ర నీది అని అన్నారు. మరోసారి కడియం శ్రీహరి విమర్శిస్తే కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. నిన్ను ఎమ్మెల్యేగా చేసి నీకు రాజకీయ బిక్ష పెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని వారు గుర్తు చేశారు. స్టేషన్ఘన్పూర్ ను మున్సిపాలిటీ చేసింది కడియం శ్రీహరి అని అలాగే డిగ్రీ కాలేజ్ తీసుకువచ్చింది కడియం శ్రీహరి అని తెలిపారు. నువ్వు వాటి మంజూరు చేస్తే అప్పుడు జారీ చేసిన జీవోలు చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుల మోహన్రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి పో రెడ్డి సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ సుదర్శన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జారి రాజు, మాజీ ఎంపిటిసి ఎడ్ల వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఇల్లందుల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కనకయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు భూక్య సురేష్, ఇల్లందుల బాబు, భూక్య రవి, సిహెచ్ శివయ్య, దేవేందర్, మరపల్లి ప్రభాకర్, ఇల్లందుల మొగిలి, నల్లబోయిన రాజు, మంచాల అనిల్, వెంకట్రామ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభం పట్ల హర్షం

**ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంత్రి రాజసమ్మయ్య**



మల్హార్, మార్చి19 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ఎన్నికల మేనిఫెస్టో కమిటీ చైర్మన్ ప్రస్తుత ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీల్లో ఒకటైన నిరుద్యోగ యువకులకు చేయూత అంశంలో సోమవారం జరిగిన తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాజీవ్ యువ వికాస పథకం ప్రారంభించడం పట్ల మల్హార్ రావు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మంత్రి రాజసమ్మయ్య బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాస పథకం కింద మూడు లక్షలతో నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పన, రెండు మూడు కేటగిరీల్లో లబ్ధిదారులకు రుణాలు లక్షల మందికి లబ్ది పొందేలా 6000 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో నిరుద్యోగులకు లోన్లు ఇవ్వక యువత నిర్వీర్యులైన సంఘటనలు అనేకంగా ఉన్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ఈరోజు యువ వికాస పథకం ప్రారంభించిన సందర్భంగా ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి తో పాటు తెలంగాణ క్యాబినెట్ మంత్రులకు మండల దళిత కాంగ్రెస్ పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు




స్టేషన్ ఘనపూర్, మార్చి 19,మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో విద్యార్థులు తోటి విద్యార్థులు, వారికి విద్య బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులతో తమ అనుభవాలను పంచుకున్నారు. తమ ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివి జీవితములో స్థిరపడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లింగమూర్తి మాట్లాడుతూ చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులందరూ ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్ర,రంజిత్ కుమార్,మురళీ, పీడి గిరెడ్డి ప్రమోద్ రెడ్డి, రుద్రమ దేవి, శ్రీనివాస్, రవీందర్,శ్రీనివాస్, సలావుద్దీన్, వీరబ్రహ్మం,కృపమ్మ,జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

**డిఇఓ రాజేందర్ డిపిఆర్ఓ శ్రీనివాస్**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 19 మేజర్ న్యూస్: విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని డీఈఓ రాజేందర్, జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్ లు అన్నారు గొల్లబద్దారంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, విద్యార్థులు కృషి, పట్టుదలతో ముందుకు సాగితే భవిష్యత్తును సాధించగలరని సూచించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సంతకం చేసిన 'అందరూ చదవాలి... అందరూ ఎదగాలి' అనే ప్రేరణ కరపత్రాన్ని విద్యార్థులకు అందజేశారు. అదేవిధంగా, వారి చదువుకు తోడ్పడేలా పరీక్షాప్యాడ్, పెన్నులు కూడా పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ 10వ తరగతి విద్యార్థులకు వ్రాసిన అందరు చదవాలి ... అందరూ ఎదగాలి అనే ప్రేరణ కరపత్ర సందేశాన్నిసిరి 10వ తరగతి విద్యార్థినివిద్యార్థులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రాజ్ గోపాల్, ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు లక్ష్మీనారాయణ, తిరుపతి రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ సునీత, విద్యార్థుల తల్లిదండ్రులు, తొమ్మిదవ తరగతి విద్యార్థులు డిఎన్టిపిఎస్ ప్రధానోపాధ్యాయులు సుహాసిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ విలువలతో ఉజ్వల భవిష్యత్తు

నెక్కొండ మార్చి 19: పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ విలువలను పాటిస్తూ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని అప్పలరావుపేట హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కొండపర్తి రవీందర్ కోరారు . నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థులు క్లాస్ టీచర్ మిట్టపల్లి గీత ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ అధ్యక్షతన ఘనంగా వీడ్కోలు సమావేశం జరిగింది. సమావేశంలో హెడ్మాస్టర్ మాట్లాడుతూ పాఠశాల విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈ దశలో ప్రలోభాలకు గురి కాకుండా తమ భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలని అన్నారు. పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరు నిర్దిష్ట లక్షణాలను నిర్ణయించుకొని





వాటిని సాధించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. పరీక్షల విభాగం ఇంచార్జ్ బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకునే సమయం ఇదేనన్నారు. ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. టెన్త్ క్లాస్ టీచర్ తంగేళ్లపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికా వద్దన్నారు. ప్రశాంత వాతావరణం లో పరీక్షలు రాయాలన్నారు. నైన్త్ క్లాస్ టీచర్ మిట్టపల్లి గీత మాట్లాడుతూ వీడ్కోలు పొందుతున్న విద్యార్థులు పాఠశాలలో విద్యార్థులు అందరికీ ఆదర్శంగా నిలవాలనన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యా యులు సౌరపు యాకయ్య, కంపా




భూలక్ష్మి, సాంబారి వెంకట్రాజం,మాటేటి దయాకర్, తేజావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కొడవటంచ పరిసరాల్లో దుర్గంధం



నీరు నిలిచి ఉన్న చోట దుర్వాసన

చెత్త ప్లాస్టిక్ తరలించకుండా అక్కడే దహనం చేసిన పారిశుద్ధ్య సిబ్బంది

భక్తులు విడిది చేసిన చోట భారీగా ప్లాస్టిక్, వ్యర్థాలు

మొక్కుబడిగా బ్లీచింగ్ చల్లి వదిలేసిన సిబ్బంది

దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్న భక్తులు

ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి వ్యర్థాలను తరలించాలని గ్రామస్థుల విజ్ఞప్తి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/రేగొండ మార్చి 19 మేజర్ న్యూస్: భక్తుల కొంగుబంగారమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొడవటంచ జాతర పరిసరాలు దుర్గంధం వెదజల్లుతున్నాయి. ఈనెల తొమ్మిది నుండి 16 వరకు నిర్వహించిన బ్రహ్మోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జాతరకు వచ్చిన భక్తులు వదిలి వెళ్ళిన మాంసం వ్యర్థాలు ప్లాస్టిక్ తో జాతర పరిసరాలన్ని దుర్గంధ భరితంగా మారాయి పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలతో భక్తుల ఇబ్బందులు పడుతున్నారు ఆలయం చుట్టు ప్రక్కల, స్నానాలు చేసే నాళాలు, మరుగుదొడ్లు, జాతరకు వచ్చిన భక్తులు బస చేసిన ప్రాంతాలు ,గెస్ట్ హౌస్ పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున చెత్తాచెదారం నీటి నిల్వలు కనిపిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ బాటిల్స్, మద్యం సీసాలు ఎక్కడ పడితే అక్కడే వదిలేశారు. గొర్రెలు, మేకలు,కోళ్ల వ్యర్థాలు కుళ్లిపోయి కంపు వాసన వెదజల్లుతున్నాయి. స్నానాల కోసం ఏర్పాటు చేసిన నాళాలు మరుగుదొడ్ల వద్ద నీళ్ల నిలిచి బురదగుంటలుగా మారడంతో భక్తులు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. వీటిని తొలగించడంలో నిర్లక్ష్యం చేయడంతో ఆలయ పరిసరాలు మొత్తం దుర్గంధ భరితంగా మారాయి. కొన్నిచోట్ల మొక్కుబడిగా బ్లీచింగ్ పౌడర్ చల్లి సిబ్బంది చేతులు దులుపుకున్నారు. వెంటనే అధికారులు స్పందించి ప్రత్యేక పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటు చేసి ఆలయ పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ మాంసం వ్యర్థాలను తొలగించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.2





# బీసీ రిజర్వేషన్ ఆమోదించడం హర్షనీయం

బీసీ రాజ్యాధికార సమితిమండల అధ్యక్షులు ఉప్పల్లయ్య

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి

పాలాభిషేకం చేసినబీసీ నాయకులు



నెల్లికుదురు మార్చి 19 మెజర్ న్యూస్(సూర్య): 42 శాతం బీసీ బిల్లును అసెంబ్లీఆమోదం పొందడం హర్షినియమనిబిసి రాజ్యాధికార సమితి మండల అధ్యక్షుడు వరిపెళ్లి ఉప్పలయ్య అన్నారు. బుధవారంమండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో బీసీ రాజ్యాధికార సమితి మండల అధ్యక్షుడు ఆధ్వర్యం లో తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికిపాలాభిషేకం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థుల బలిదా నాలపునాదులపై ఏర్పడిన తెలంగాణరాష్ట్రంలో బీసీలకు తీవ్ర నష్టం వాటిల్లిం దని అన్నారు.కామారెడ్డి సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకుకాంగ్రెస్ పార్టీమాట నిలబెట్టుకున్నదని ,దేశంలో ఎక్కడా లేనివిధంగాబీసీ కులగణను చేసి స్థానికసంస్థల్లోవాటాపెంచుతూ విద్య,ఉపాధి,పదోన్నతులలో బీసీలు ఎదుర్కొంటున్న అసమానతలను రూపుమాపిన ఘనతకాంగ్రెస్ పార్టీదని అన్నారు.బీసీ బిల్లును అసెంబ్లీ ఆమోదించినట్టుగానే పార్లమెంట్లో చట్టంచే యాల్సిన బాధ్యత బిజెపి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరికుంట్ల మౌనేందర్,మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వరిపెళ్లి పూర్ణచందర్,గ్రామపార్టీ అధ్యక్షులు రత్నపురం యాకయ్య,బీసీ మండల నాయకులు వేములసంపత్,మామిడాల లోకేష్ ,బొం బాయి యాకన్న,గ్రామపార్టీ ఉపాధ్యక్షులు ఆకుల కొమురెల్లి ,ఓబీసీ మండల అధ్యక్షులుఆకుల నరసయ్య,రత్నపురం మల్లయ్య,దొంతుల వెంకన్న,కుమ్మరి కుంట్ల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీవర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదించడం పట్ల వర్షం

మందకృష్ణ మాదిగ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం

తొర్రూర్ మార్చి 19 మేజర్ న్యూస్ (సూర్య): ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడంతో, మాదిగలు తొర్రూర్ పట్టణ కేంద్రంలో, బుధవారం బస్టాండ్ చౌరస్తాలో, సీఎం రేవంత్ రెడ్డి మంద కృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. గత 30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ఫలితంగా శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం పొంది చట్టరూపం దాల్చిన సందర్భంగా రేవంత్ రెడ్డి కి కృష్ణ మాదిగ గార్లకు తొర్రూరుడివిజన్ ఎమ్మార్పీఎస్ ఎంవీఎఫ్ తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మార్పీఎస్ తొర్రూర్ మండల ఇన్చార్జి అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో ఎం ఇ ఎఫ్ రాష్ట్ర నాయకులు సోమారపు ఐలయ్య మాదిగ మాజీ జెడ్పీటిసి మంగళపెల్లి శ్రీనివాస్ మాదిగ ఎంఈఎఫ్ మాంకాల బుచ్చయ్య మాదిగ,లు మాట్లాడుతూ మాదిగ మాది ఉప కులాలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన రిజర్వేషన్ ఫలాలను సామాజిక న్యాయ సూత్రం ప్రకారం వర్గీకరించాలనే ఉద్దేశంతో కృష్ణమాది గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేసి సాధించిన ఫలితంగానే ఎస్సీ వర్గీకర సాధ్యమైంది అని తెలిపారు. దానిలో భాగంగానే ముఖ్య మంత్రి మాదిగ హక్కులను గుర్తించి వివిధ రాజకీయ పార్టీలను సంఘా లను సమీకరించి వర్గీకరణ చేయడం జరిగింది అన్నారు.అయినప్పటికీ జనాభా ప్రాతిపదికన రావలసిన హోట కంటే తక్కువ రావడం అనేది కొంత బాధగా ఉందని రాబోయే రోజులలో జనాభా ప్రాతిపదికన మాకు రావలసిన 11% రిజర్వేషన్ అమలు పరచాలని కోరారు . అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు కుల సంఘాలకు వామపక్ష పార్టీలకు ప్రజా సంఘాలకు మేధావులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ మాదిగ ఎంఆర్పిఎస్ నాయకులు రాయిశెట్టి వెంకన్న మాదిగ,బచ్చలి వెంకన్న మాదిగ, రాయిశెట్టి ఉపేందర్ మాదిగ డాక్టర్ ధర్మారపు నాగన్న మాదిగ ఎంఈఎఫ్ నాయకులు కుంట కొమ్ము బిక్షపతి మాదిగ ఈదురు రమేష్ మాదిగ,గుండాల రంజిత్ సురేందర్ రమేష్ ఉపేందర్ ఏర్పుల వెంకన్న నగరగంటి వెంకన్న మాదిగ మల్లేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు అమలు ఎప్పుడు

ప్రజా సమస్యలపై సిపిఎం ఇంటింటి సర్వే

ప్రజ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి లేకుంటే పోరాటాలు తప్పవు

నర్సంపేట సీపీఎం పార్టీ శాఖ



నర్సంపేట, మార్చి 19, మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ ప్రజాపాలన ఏడాది పూర్తి అయినా ఇచ్చిన హామీ ప్రకారం కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, గ్యాస్ సబ్సిడీ అమలు చేయాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు పట్టణం లోని ఉన్న వార్డు లలో ఇంటి ఇంటికి వెళ్లి సర్వే చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు కలకోట అనిల్, ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి మాట్లాడుతూ సిపిఎం బృందం ప్రజల వద్దకు వెళ్లి వారిని సమ స్యలు అడిగి తెలుసుకోవడం కోసం వెళితే సర్వే బృందానికి పెన్షన్ దారులు వారి సమస్యను తెలపడం జరిగింది అన్నారు.వికలాంగులకు 6000 రూపా యలు, వృద్ధులకు 4000 రూపాయలు ఇస్తామని ప్రకటించి ఏడాది గడుస్తున్న అవి జడలేవు కొత్త పెన్షన్లు ఇవ్వడం లేదని ప్రజలు తమ బాధను మాకు తెలియజేశారు అన్నారు.కొత్త రేషన్ కార్డులు లేక అనేక సంవత్సరాల నుండి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సిపిఎం పార్టీ పిలుపులో భాగంగా ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే చేస్తున్న సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించాము అన్నారు.ప్రభుత్వం తక్షణమే ఆరు గ్యారెంటీల హామీలను అమలు జరపాలని డిమాండ్ చేశారు. ప్రజ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఆందోళన పోరాటాలు చేస్తాము అని అన్నారు.ఈ సర్వే కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శులు జగన్నాధం కార్తీక్, గణిపాక విలియం కేరి, గణిపాక ఇంద్ర, పైస గణేష్, కానుగంటి మల్లేష్, లక్క రాజు, ఐటీపాముల వెంకన్న, రవి, మహేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలు

# పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, మార్చి 19, మేజర్ న్యూస్ సూర్య: పదవ తరగతి వార్షిక పరీక్షలను అధికారులు సమన్వయంతో పక్కడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.బుధవారం కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 పరీక్షలు నిర్వహిస్తారని, జిల్లాలో 49 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 49 పంది ముఖ్య పర్యవేక్షకులు 49 మంది శాఖ అధికారులు, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్లు , నలుగురు కస్టోడియన్లు 461 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లను మూసి





ఉంచాలన్నారు. వేసవి దృష్ట్యా పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, నిరంతర విద్యుత్ కల్పించడంతో పాటు ఏ ఎన్ ఎం ,ఫస్ట్ ఎయిడ్, ఓ ఆర్ ఎస్ తో అందుబాటులో ఉండాలని తెలిపారు. ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన రూట్లలో ప్రశ్న, జవాబు పత్రాలు తరలింపు సమయంలో పోలీస్ అధికారులు తప్పని సరిగా ఉండాలని పేర్కొన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలని అన్నారు. విద్యార్థులు ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, డీఈఓ జ్ఞానేశ్వర్, జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ కె .అరుణ, డీఎంహెచ్ఓ , ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్ష సరళి ని పరిశీలించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, మార్చ్ 19 ,మేజర్ న్యూస్ సూర్య: స్థానిక సాంఘిక సంక్షేమ పాఠశాల ,జూనియర్ కళాశాల లో జరుగుతున్న ఇంటర్ పరీక్ష తీరును బుధవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి గదిలో పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించి విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. కళాశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా ల గురించి,పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు సెంటర్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం లో డిఐఈఓ జితేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలి



### కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 19,మేజర్ న్యూస్ (సూర్య): రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో సంబంధిత అధికారులతో కలిసి సమావేశం జరిగింది. ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి, వచ్చే రానున్న సీజన్ లో రైతాంగానికి అందించాల్సిన పంట రుణాలు తదితర అంశాలపై ఆయా బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్షించారు.జిల్లాలో క్రాఫ్ లోన్స్ 69.50 శాతం, అగ్రికల్చర్ టర్మ్ లోన్స్ 107.44 శాతం, స్వయం సహాయక సంఘాల రుణాలు 109.48 శాతం లక్ష్యాలను పూర్తి చేశారన్నారు.పూర్తి స్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలని, రుణ పంపిణీ లక్ష్యాన్ని అధిగమించాలని అన్నారు. ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ, వంద శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను సమర్ధవంతంగా అందించాలని అన్నారు.వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు గాను అర్హత కలిగిన రైస్ మిల్లర్లకు వెంటదివెంట బ్యాంకు గ్యారంటీలను మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశు సంవర్ధక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలని హితవు పలికారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు. వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు.ఈ సమావేశంలో ఆర్బీఐ ఎల్.డీ.ఓ సాయి చరణ్ రెడ్డి, డీఆర్డీఓ మధుసూదన రాజు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ సత్యనారాయణ మూర్తి, నాబార్డు ఏజీఎం చంద్రశేఖ, డి ఏ ఓ విజయనిర్మల, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డి హెచ్ ఓ మరి యాన్న, మెప్మా పీడీ విజయ, ట్రైబల్ వెల్ఫేర్ దేశి రామ్ నాయక్, జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ శ్రీమన్నారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

## వేగవంతంగా కమర్షియల్ ట్రేడ్ వసూలు చేయండి

### బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

### ట్రేడ్ వసూళ్ల పురోగతి పై ఉన్నతాధికారులకు దిశా నిర్దేశ్యం



వరంగల్ టౌన్ ,మార్చి 19, మేజర్ న్యూస్ సూర్య: వేగవంతంగా కమర్షియల్ ట్రేడ్ వసూలు చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. బుధవారం కమర్షియల్ ట్రేడ్ పన్ను వసూళ్ల పై ప్రజారోగ్య విభాగ ఉన్నతాధికారులు డిప్యూటీ కమిషనర్ లతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కమర్షియల్ ట్రేడ్ వసూళ్ల ను వేగవంతం చేయడానికి సానిటరీ ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ అధికారులు, జవాన్లతో బృందాలు ఏర్పాటు చేసి కాజీపేట సర్కిల్ కు 7 బృందాలు ,కాశిబుగ్గ సర్కిల్ కు 7 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి రోజు పెద్ద మొత్తం లో బకాయి లు ఉన్న కమర్షియల్ షాపుపై ప్రత్యేక దృష్టి సారించి ట్రేడ్ వసూళ్లు జరిపేలా ప్రణాళిక బద్ధం గా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఆస్తి పన్నుల వసూళ్లలో గడువు లోగా లక్ష్యాన్ని చేరుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రవీందర్ ఎంహెచ్ఓ డా. రాజేష్, ఐటి మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు



## మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే వర్గీకరణ

**కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ**

కాటారం , మార్చి 19, మేజర్ సూర్య న్యూస్: మాదిగ జాతిపితైన మంద కృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాట ఫలితం కారణంగానే ఏబిసిడి వర్గీకరణ సాధ్యమైందని కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదిస్తూ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ కాటారం మండలంలో సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి స్వీట్లు తినిపించుకున్నారు. రాబోయే ఉద్యోగ నోటిఫికేషన్లలో వెంటనే ఏబిసిడి వర్గీకరణను అమలు చేయాలని మంతెన చిరంజీవి మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇది మాదిగ జాతి గర్వించే శుభపరిణామమని మాదిగలు, మాదిగ ఉపకులాల ప్రజలు సంబరాలు చేసుకోవాలని చిరంజీవి మాదిగ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చంద్రగిరి అశోక్, మండల ఉపాధ్యక్షుడు మంతెన శ్రావణ్, మంతెన శ్రీనివాస్, కోలుగూరి రాజు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయం హుండీ లెక్కింపు

## రూ. 1, 29,438 ఆదాయం



వెంకటాపురం నూగూరు, మార్చ్ 19 సూర్య మేజర్ న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురంమండల కేంద్రమైన వెంకటాపురంలో వేంచేసి ఉన్న శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకొని భక్తులు హుండీలలో వేసిన కానుకలను బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, అర్చక సిబ్బంది లెక్కించారు. ప్రతి ఏడాది జరిగే శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవాలు ఈనెల 11వ తేదీన అధ్యయనోత్సవంతో ప్రారంభమై, 18వ తేదీ చక్రతీర్థం నాగబలి తో ముగిశాయి. స్వామివారి హుండీ ఆదాయం రూ. 1,లక్షా 29 వేల 438 రూపాయ లుగా సమకూరినట్లు దేవాదాయశాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సత్యనారాయణ మీడియాకు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కవిత పర్యవేక్షణలో లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఆనంద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పాదయాత్ర ను జయప్రదం చేయండి



జఫర్ గడ్, మార్చి19 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని తమ్మడపల్లి ఐ, ఉప్పుగల్, తమ్మడపల్లి జి గ్రామాల్లో ఈ నెల 23.24 తేదీలలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో జరుగు పాదయాత్రను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి జువారి.రమేష్ రైతు సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు ఎండి యాకుబ్ పాషా అన్నారు. బుధవారం పెండ్యాల.సమ్మయ్య ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జఫర్గఢ్ మండలంలో సాగునీరు లేక రైతులు బోరుబావుల మీద ఆధారపడి వ్యవసాయం చేసుకుంటే ఉన్నది కూడా ఎండిపోయింది రైతులు తీవ్రంగా నష్టపోయిన పరిస్థితి ఉన్నదన్నారు మండలంలోని ఉప్పుగల్ రిజర్వాయర్ నీళ్లు అందిస్తరేమో అని ఆశగా చుసినా రైతాంగం చూపులు ఆడి ఆశలు అయ్యాయన్నారు పాలకులు మారుతున్నారు ప్రభుత్వాలు మారుతున్నాయి రైతులకు నిరందించకుండా హామీలకే పరిమితం అవుతున్నారని అన్నారు తక్షణమే దేవాదుల వరద కాలువ నిర్మాణ పనులు పూర్తి చేసి రైతులకు నీటిని అందించాలని డిమాండ్ చేశారు ఎండినా పంటలకు ఎకరానికి 50 వేల నష్టపరిహారం ఇచ్చి రైతులను అదుకోవాలని అన్నారు రైతులకు సాగునీటిని అందించాలని జరుగుతున్న పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాడపక సత్తయ్య మంద బుచ్చయ్య కూరపటి చంద్రమౌళి అన్నెపు అజయ్ నక్కా రాజేంద్రమ్ ఎర్రం మధు గడ్డం రాజు పద్మ ఎర్రం సతీష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం చరిత్రాత్మకం

**సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి ఎస్సీలు ఋణపడి ఉంటారు**

**కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పెండెల ఉపేందర్**



రేగొండ,మార్చి 19, మేజర్ న్యూస్(సూర్య) : జస్టిస్ షమీమ్ అక్తర్ ఏక సభ్య కమీషన్ నివేదిక ఆధారంగా ఇరు సభల్లో ప్రవేశపెట్టిన ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం చరిత్రాత్మకమని, ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్ కలిపించడం గొప్ప పరిణామం అని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి,సీఎం రేవంత్ రెడ్డికి ఎస్సీలు ఋణపడి ఉంటారని బుదవారం కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పెండెల ఉపేందర్ అన్నారు. ఈ విషయమై ఉపేందర్ మాట్లాడుతూ... ఎన్నో ఏళ్ల ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డికి ఎస్సీల మీద ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ బిల్లుకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు మద్దతివ్వడం హర్షణీయమన్నారు. దళితులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటూ వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో, మాదిగ ఉపకులాల ఉద్యమంలో ప్రమాదవశాత్తు చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకునే బాధ్యత ప్రభుత్వంపై ఉందనడం,ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో, రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎస్సీ కుటుంబాలకు ప్రాధాన్యత ఇస్తామని మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చెప్పడం ఎస్సీలు గర్వించదగ్గ విషయం అన్నారు. ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్ కేటాయించడం ద్వారా సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా అన్ని విధాలుగా న్యాయం చేకూరుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి వర్గీకరణ పూర్తి చేసిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి,బిల్లు ప్రవేశపెట్టిన మంత్రి దామోదర రాజనర్సింహాకి అలాగే భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు లకు ఉపేందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కొమ్మాల అంగడి వేలం అరకోటి

**టెండర్ దక్కించుకున్న బాలోజీ నాగయ్య**

**గత ఏడాది కంటే రూ.6 లక్షలు పెరిగిన వేలం పాట**

**అంగడిలో నిబంధనలు ఉల్లంఘిస్తే టెండర్ రద్దు చేస్తాం**

**ఎంపీఓ - ఆడేపు ప్రభాకర్**



గీసుగొండ మార్చి 19 మేజర్ న్యూస్ (సూర్య)మండలములోని కొమ్మాల అంగడి వేలంపాటలో అరకోటి పలికింది. మండల పంచాయితీ అధికారి ఆడేపు ప్రభాకర్ ఆద్వర్యంలో జరిగింది.టెండర్ లో ముగ్గురు బిడ్డర్లు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.కొమ్మాల గ్రామానికీ సంబంధించి 20 వారాలకు గాను అధికారులు సిల్ కవర్ ప్రక్రియ ద్వారా 48,51,396 గా అప్సెట్ ప్రైస్ నిర్ణయించగా గ్రామానికీ చెందిన బాలోజీ నాగయ్య 49,01,000 లకు దక్కించుకున్నారు.ఈ సంధర్భంగా ఎంపిఓ ప్రభాకర్ మాట్లాడుతూ టెండర్ దారుడు గ్రామ పంచాయితీ నిర్ణయించిన రేట్లతో పశువులు,గొర్రెలు ,మేకలు, రాదారి పన్నులను ఎప్రిల్ 1వ తేది 2025 నుండి మార్చి 31 2026 వరకు కొమ్మాల గ్రామానికీ కేటాయించిన శనివారాల్లో వసూలు చేసుకోవాలని ఆదేశించారు. పశువులకు 200,మేకలు,గొర్రెలకు 100, తై బజార్ లారీ,జీప్ కు 50, ఆటో,హోటల్,దుకాణం, బండ్లకు 30 రూపాయలుగా నిర్ణయించినట్లు ఆయన వివరించారు.నిబంధనలు ఉల్లంఘిస్తే టెండర్ రద్దు చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమములో గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి గైని శ్రీనివాస్,పంచాయితి కార్యదర్శి రెమల్లి శంకర్ రావు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# రైతులు బ్యాంకు సేవలు వినియోగించుకోవాలి




### ప్రైవేటు వ్యక్తుల దగ్గర ఋణాలతో అధిక వడ్డీల భారం

### బ్యాంకులో తక్కువ వడ్డీకే రైతులకు ఋణాలు

### జిల్లా న్యాయ సేవా సంస్థ ప్రతినిధి ఆర్.సురేష్

గీసుగొండ మార్చి 19 మేజర్ న్యూస్ (సూర్య): రైతులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని, ప్రైవేటు వ్యక్తుల దగ్గర అప్పులు తీసుకొని నష్టపో వద్దని జిల్లా న్యాయ సేవా సంస్థ ప్రతినిధి ఆర్.సురేష్ అన్నారు.బుధవారం గీసుగొండ పంచాయతీ కార్యాలయం ఆవరణలో రైతులు వ్యవసాయ పెట్టుబడులకు తీసుకునే అప్పులు, ఋణాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవా సంస్థ ప్రతినిధి సురేష్ మాట్లాడుతూ డెబ్ట్ స్వాపింగ్ స్కీమ్ ద్వారా ప్రైవేట్ అప్పులో ఉన్న రైతుకు తక్కువ వడ్డీతో బ్యాంకు నుంచి కొత్త ఋణం ఇప్పించి,అధిక వడ్డీ ప్రైవేట్ అప్పును తీర్చేందుకు సహాయపడుతుందన్నారు.రైతులు ప్రైవేట్ అప్పు గురించి బ్యాంకుకు సమాచారం అందిస్తే బ్యాంకు రైతు ఆర్థిక స్థితిని అంచనా వేసి,తక్కువ వడ్డీ వ్యవసాయ ఋణం మంజూరు చేస్తుందని,రైతులు ఆ కొత్త ఋణాన్ని తీసుకొని,పాత ప్రైవేట్ అప్పును పూర్తిగా చెల్లించవచ్చని తెలిపారు.రైతలు తక్కువ వడ్డీతో బ్యాంక్ రుణాన్ని సులభమైన నెలవారీ పద్దులతో చెల్లించవచ్చు అన్నారు.ఏడిఏ గౌస్ హైదర్ మాట్లాడుతూ అధిక వడ్డీ ప్రైవేట్ అప్పు బరువు తగ్గుతుందని,అనధికార ఋణదారుల (మనీ లెండర్లు)ఒత్తిడి నుండి విముక్తి దొరుకుతుందని,తక్కువ వడ్డీతో,చట్టబద్ధమైన వ్యవసాయ ఋణం పొందే అవకాశం ఉందని,బ్యాంకుల ద్వారా వ్యవసాయానికి మద్దతు పెరుగుతుందన్నారు.గీసుగొండ యూబీఐ మేనేజర్ విజయ్ మాట్లాడుతూ అధిక వడ్డీ ప్రైవేట్ అప్పు తీసుకున్న రైతులు బ్యాంకుల ద్వారా ఋణ మంజూరుకు అర్హులైన రైతులు,వ్యవసాయానికి సంబంధించి అప్పు చేసిన వారు మాత్రమే అర్హులని చెప్పారు.ఈ కార్యక్రమం లో ఏఓ (టి) దయాకర్,గీసుగొండ ఏ.ఓ హరిప్రసాద్,తహసీల్దార్ రియాజుద్దీన్,ఎంపీడీవో కృష్ణవేణి,ఈఈఓ రజిని,పంచాయతీ కార్యదర్శి,సీసీ సుజాత,రైతు నాయకులు చాడ కొమురారెడ్డి,అనిల్,రాజు,శంకరయ్య, రైతులు పాల్గొన్నారు.



## కిషన్రావుపెల్లి రహదారి నిర్మాణానికి నగదు చెల్లింపు

### మంత్రి శ్రీధర్ బాబు చిత్ర పటానికి

### పాలాభిషేకం నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

### హర్షం వ్యక్తం చేసిన మాజీ ఎంపీపీ, మండల ప్రజలు

మల్హర్,మార్చి19 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం నుండి పెద్దపల్లి జిల్లా ఖమ్మంపల్లి వరకు 33.70 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న డబల్ రోడ్డు నిర్మాణంలో కిషన్రావుపెల్లి – భూపాలపల్లి మద్య గల అటవీ ప్రాంతంలో రహదారికి అటవీ శాఖ అనుమతి కోసం టోకెన్ అమౌంట్ 4 కోట్ల 67 లక్షల 75,250 రూపాయల మొత్తాన్ని ప్రభుత్వం చెల్లించింది. అటవీ ప్రాంతం నుండి ఈ రహదారి నిర్మిస్తుండడంతో అటవీశాఖ కోల్పోతున్న చెట్లను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ డబ్బులను అటవీశాఖకు చెల్లించింది. గత కొన్నేళ్లుగా ఈ డబ్బులు చెల్లించకపోవడంతో రోడ్డు నిర్మాణంనకు అటవీశాఖ అనుమతి ఇవ్వలేదు. దీంతో భూపాలపల్లి– కిషన్రావుపెల్లి రహదారి నిర్మాణం కు పెద్ద అడ్డంకిగా మారింది. ఇప్పుడు మంత్రి దుద్దిళ్ళ కృషి ఫలితంగా నగదు చెల్లింపులతో అటవీ అనుమతుల సమస్య తీరినట్లు అయింది. ఇక ఈ రహదారి నిర్మాణం వేగవంతంగా పూర్తి కానున్నట్లు మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహార్ రావు తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన తాడిచర్లలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి నిర్మాణం కోసం జీవో విడుదల చేసి వారం రోజులు గడవకముందే ఫండ్స్ విడుదల చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే చేతల ప్రభుత్వమని నిరూపితమైందని అన్నారు. దశాబ్దాల కళ నెరవేరనున్న నేపథ్యంలో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కృషి కి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కేసరపు చంద్రయ్య, సొసైటీ డైరెక్టర్ ఒన్న తిరుపతిరావు, మాజీ ఎంపిటిసి సభ్యుడు తిర్రి సమ్మయ్య గౌడ్, ఇందారపు చంద్రయ్య. నాయకులు బొబ్బిలి రాజు, పేరాల వెంకటేశ్వరరావు, ఇందారపు చంద్రయ్య, పేరాల మురళీధర్ రావు, ఇందారపు ప్రభాకర్, ఇందారపు రాజసమయ్య, పుప్పాల రాజు, కటకం మధుసూదన్, రావుల ఆంజనేయులు మేరుగు రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఖో ఖో కు ఎంపికైన చాగంటి ఆనంద్



టేకుమట్ల మార్చి 19 మేజర్ న్యూస్ సూర్య: గత జనవరి 23 ,24 తేదీలలో సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్ లో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖో ఖో క్రీడ ఎంపికలో, హనుమకొండ జిల్లా కాజీపేట మండల కేంద్రానికి చెందిన చాగంటి ఆనంద్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ గా జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రం లోని ఉన్నత పాఠశాల లో టీచరుగా పనిచేస్తూ, ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ రాష్ట్ర స్థాయి ఖో ఖో ఎంపికలో పాల్గొని, క్రీడా ప్రతిభను, క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ ఖో ఖోపోటీలకు ఎంపికైనట్లు జడ్పీహెచ్ఎస్ టేకుమట్ల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి అయినటువంటి శ్రీ శిధిరాల సుధాకర్ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ బుధవారము విలేకరుల సమావేశంలో తెలిపారు. జాతీయస్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఖో ఖో పోటీలకు ఎంపికైన చాగంటి ఆనంద్ తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున ఈనెల 21 నుండి 24 వరకు న్యూఢిల్లీ లో జరుగు జాతీయ స్థాయి సివిల్ సర్వీసెస్ ఖో ఖో పోటీలలో పాల్గొంటారని తెలిపారు. జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ ఖో ఖో పోటీలకు ఎంపికైన చాగంటి ఆనంద్ విద్యార్థి దశలో అనేక రాష్ట్రస్థాయి , జాతీయస్థాయి పోటీలలో పాల్గొనడం జరిగింది అని, పాఠశాల విద్యార్థులకు క్రీడా మెలకువలు నేర్పుతూ క్రీడలలో రాణిస్తూ కూడా క్రీడల్లో పాల్గొని, జాతీయ స్థాయికి ఎంపిక కావడం గొప్ప విషయం అని, జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ ఖో ఖో పోటీలకు ఎంపికైన టీచర్ చాగంటి ఆనంద్ ను , జిల్లా డి వై స్ ఓ చిర్రా రఘు , పి ఆర్ టి యు తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆరె రాకేష్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బుచ్చిరాములు, (ఉఖీఅ ఖీఖి జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టికొప్పుల సురేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం,వివిధ జిల్లా క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, మండల ప్రజాప్రతినిధులు, ప్రజలు అభినందించారు.



## ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయండి

జఫర్ గడ్, మార్చి 19 మేజర్ న్యూస్ సూర్య:విద్యార్థులు ఆత్మవిశ్వాసం తో ఉండి పదవ తరగతి పరీక్షలు రాయాలని తమ్మడపల్లి –జి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీతారామయ్య సూచించారు.బుధవారం జడ్పీహెచ్ ఎస్ తమ్మడపల్లి –జీ ఉన్నతపాఠశాలలో 9వ.తరగతి విద్యార్థులు 10వ.తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుచూ ఈ నెల 21 నుండి జరుగబోయే పరీక్షలను విద్యార్థులు బాగా రాయాలని, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే 10వ.తరగతి పరీక్షలు మొదటి అడుగు అని వివరించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికావద్దని, రోజు 15 నిమిషములు ధ్యానం చేయాలని కోరారు. పరీక్షలపై పలు సూచనలను ,సలహాలను ఉపాధ్యాయులు విద్యార్దులకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 10వ. తరగతి విద్యార్థిని విద్యార్థులు పాఠశాలతో గల తమ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ కనీళ్ళపర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవరావు,ఆరోగ్యరెడ్డి, సంపత్ కుమార్ ,సురేష్ ,రవీందర్ రెడ్డి,ఉమామహేశ్వరీ,శ్రీధర్ పాల్గొన్నారు.

## ఈనెల 21న పిఎసిఎస్ సర్వసభ సమావేశం



కాటారం, మార్చి 19, మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం శుక్రవారం పిఎసిఎస్ అధ్యక్షులు తోటపల్లి ప్రశాంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించినట్లు పిఎసిఎస్ సీఈవో ఎడ్ల సతీష్ బుధవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు కార్యాలయంలో నిర్వహించే ఈ సమావేశానికి పిఎసిఎస్ సభ్యులు, రైతులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

### ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల



గణపురంరూరల్ మార్చి 19 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠ్యాంశాలను బోధించారు. బుధవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్నారు విద్యార్థులే ఉపాధ్యాయులై సహచర విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. భవిష్యత్తులో ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకోవడానికి వారికి అనుభవ పూర్వకంగా తెలుస్తుందని వారు ఉపాధ్యాయులు చెప్పే విషయాలు క్రమశిక్షణతో నేర్చుకోవాలని ఎటువంటి అల్లరి పనులు చేయకూడదని వారికి అనుభవపూర్వకంగా తెలుస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్ ఈ సందర్భంగా అన్నారు. స్వయం పరిపాలనలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం గా ఎండి రిజ్వాన్ , ఆర్ అక్షయ ఉపాధ్యాయులుగా ఎస్ కే తస్లీమా, ఎస్ కే రుబీనా, తన్విక, ఎస్ కే తస్బీన్, హర్షిత్, మణిరతన్ ,సంతోష్ శృతి ,సిరి చందన ,పీఈటిగా రమ్య, అటెండర్ గా సిద్ధార్థ్ వ్యవహరించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే కుమారస్వామి, జి దేవేంద్ర ,కే జలంధర్ ,ఎం శ్రీధర్,డి చంద్రమౌళి ,జి స్వర్ణలత, జి అనూష లు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్ ఎస్సీల వర్గీకరణ బిల్లు పట్ల హర్షనీయం

పర్వతగిరి మార్చి 19 మేజర్ న్యూస్ (సూర్య): పర్వతగిరి మండల కేంద్రంలో నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో బీసీ లకు 42% రిజర్వేషన్ మరియూ ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదించిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మరియు స్థానిక శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలు బీసీ కులగనన చేసి భారతదేశానికి ఆదర్శం నిలిచే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు పెద్దలు రేవంత్ రెడ్డి నిండు సభ అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించి బీసీ సమాజ వర్గానికి చెందిన అందరికీ భవిష్యత్తులో మంచి స్థానం ఉంటుందని ఉండే విధంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. 30 సంవత్సరాల పోరాటం ఎస్సీ వర్గీకరణ





అనేక విడుదలగా చేసిన ఉద్యమాలు ఉద్యమ సంఘాల నాయకులకు అసెంబ్లీలో ఎస్సీ వర్కరణ చేస్తాం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు పెద్దపీట వేసే విధంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. మా నాయకుడు శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు నిరంతరం బడుగు బలహీన వర్గాల కోసం వారి అభివృద్ధి కోసమే మా నాయకుడు పనిచేస్తున్నారని ఎస్సీ వర్గాలకు వర్గీకరణ గాని బీసీ 42%రిజర్వేషన్ గాని దీనికోసం అసెంబ్లీలో బలమెత్తిన మన నాయకుడు వారికి మండల కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు .రాబోయే రోజుల్లో అనగారిన వర్గాలకు చట్టసభల్లో ఉండే విధంగా మా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు మండల వెంకన్న ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరికోడ్ రవీందర్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు డబ్బా నరసయ్య యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్ టౌన్ అధ్యక్షుడు కుసం రామచందర్ అయినవోలు దేవస్థానం డైరెక్టర్ దారం పూర్ణచందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రతన్ రావు మంగళ రవీందర్ డీలు నాయక్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు వారితోపాటు రాఘవులు వంగ సాయికృష్ణ కొమ్ము రమేష్ పోగుల శంకర్ జిల్లా కనకయ్య ఎండి సర్వర్ ఎస్ కే మొహమ్మద్ అలీ అక్బర్ బాషా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ అనుబంధ సంఘాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



పర్వతగిరి (మార్చ్ 19) సూర్య న్యూస్: కల్లెడ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుగ్యాల వసంత రావు దశదిన కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నిమ్మగాని శేఖర్ రావు తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కల్లెడ గ్రామానికి చెందిన పలువురు గ్రామంలో ప్రధాన సమస్య గ్రామంలో ఎవరు చనిపోయిన పక్క గ్రామాలకు చెందిన ఫ్రీజర్ బాక్స్ మరియు అంతిమ యాత్ర రథం తెప్పించుకోవలసి వస్తుందిదని తెలపగా కల్లెడ గ్రామానికి చెందిన పుర ప్రముఖులు కోత్తపల్లి శ్రీపతి రావు స్పందించి వారి కుమారుడైన ఉదయ్ కూమార్ రావు జ్ఞాపకార్థం ఫ్రీజర్ బాక్స్ ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంపిడిఓ రామ్మోహన్ రావు, కల్లెడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముదులకోల రమేష్, మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్, పర్వతగిరి మండల ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్లకొండ రమేష్,యాకయ్య, రాణా ప్రతాప్, నీలం శ్రీనివాస్, ఆకారపు రాములు, ప్రసాద్,బాల్యే ఎర్రప్ప, రాజు,యుగెందర్ రావు,ముంజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

### ఉమ్మడి మండల పిఏసిఎస్ చైర్మన్ విజ్జన్ రావు

కొత్తపల్లిగోరి(రేగొండ),మార్చి 19, మేజర్ న్యూస్(సూర్య) : విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఉమ్మడి మండల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ విజ్జన్ రావు అన్నారు. బుధవారం కొత్తపల్లి గోరి మండలంలోని చిన్నకోడేపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సత్తన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు మోట్టె కిరణ్ పటేల్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్ లు అందజేశారు. ఈ సందర్భంగా విజ్జన్ రావు మాట్లాడుతూ... విద్యార్థులు మెలుకువలు పాటించి పరీక్షలు బాగా రాసి తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, జిల్లా,మండల కాంగ్రెస్ నాయకులు సూదనబోయిన ఓం ప్రకాష్,పత్తి ప్రభాకర్, పంగ ఐలయ్య, మొండయ్య, బండారి రవీందర్, బండారి కుమార్,మోటపోతుల కిరణ్, పోషాలు,తోట్ల రవీందర్,గట్టు ప్రదీప్, ఉపాధ్యాయులు రాజేందర్, వెంకటేశ్వర్లు, రాములు, పద్మ,స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో నీటి సమస్యలు లేకుండా చూడాలి



పర్వతగిరి (మార్చి 19 )సూర్య న్యూస్: పర్వతగిరి మండల ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మండలంలోని అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శులు ఫీల్ అసిస్టెంట్ లతో తాగునీరు, ఉపాధి హామీ పనులు మరియు నర్సరీ లపైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో బోర్లు అన్ని రిపేర్లు చేయించి ఉంచాలని కోరారు. అలాగే మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల వారీగా తాగునీరు సమస్యలను పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ ఏ ఈ ని ఆదేశించారు. అలాగే అన్ని గ్రామాల్లోని నర్సరీ లలో జూన్ వరకు మొక్కలు అందుబాటులో ఉండాలని, ఖాళీ బాగ్స్ ల్లో నారు లేదా విత్తనాలు వేయాలని, అన్ని నర్సరీ లలో 100% మొక్కలు ఉండాలని తెలిపారు. అలాగే అన్ని గ్రామాల్లో టార్గెట్ ప్రకారం కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు (నీడ, తాగునీరు, మెడికల్ కిట్) ఉండాలని సూచించారు. 80 రోజులకు పైగా పని చేసిన కుటుంబాలకు డిమాండ్ ఇచ్చి వారికి 100 రోజులు పని దినాలు పూర్తి చేయించాలని ఆదేశించారు. ఎం పి ఓ పాక శ్రీనివాస్ మాట్లాడుతూ వారం రోజుల్లో 100 శాతం టాక్స్ కలెక్షన్ పూర్తి చేయాలని, గ్రామాల్లో ఉన్న స్మశాన వాటికలలో నీటి వసతి, విద్యుత్ సదుపాయం ఉండాలని, పెండింగ్ ఉన్న మరుగుదొడ్లను ఈ నెలాఖరులోగా కట్టించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, వెటర్నరీ డాక్టర్లు రాజు రాజేష్, మిషన్ భగీరథ ఆఫీసర్లు గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు .

# సీఎం సాహసోపేతమైన నిర్ణయ ఫలితమే ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం

పర్వతగిరి (మార్చ్ 19) సూర్య న్యూస్: ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడం పట్ల ఎస్సి మాదిగ కులానికి చెందిన ఏఎంసి చైర్మన్ గా ఆనందంగా, గర్వంగా ఉంది..ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య ఎస్సీ వర్గీకరణను అత్యంత పారదర్శకంగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించడం ఎంతో హర్షనీయం. అన్నారు.ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంతో మాదిగల దశాబ్దాల కల సాకారమైంది. అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సి వర్గీకరణ, హేతుబద్ధీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిన శుభసందర్భాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట మండలం, ల్యాబర్తి గ్రామంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు చిత్రపటానికి మరియు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగారగారి ప్రీతం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మాట్లాడుతూ...స్వాతంత్రం వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ దళితుల కోసం దళితుల అభ్యున్నతి కోసం దళితుల సామాజిక న్యాయం కోసం పనిచేస్తుంది.కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం 1955లో తీసుకువచ్చిన సివిల్ రైట్స్ యాక్ట్, భూ సంస్కరణల చట్టం, భూ సీలింగ్ చట్టం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం-1989, మాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లాంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలతో పాటు నేడు ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సి వర్గీకరణ, హేతుబద్ధీకరణ బిల్లు ఏకగ్రీవ ఆమోదం పొందడం అనేది చరిత్రలో నిలిచిపోయే ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం అని తెలిపారు.సిఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజునే ఎస్సీ వర్గీకరణ కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆనాడే ఎస్సీ వర్గీకరణ కోసం కార్యాచరణ ప్రకటించడం జరిగింది. అని గుర్తు చేశారు.ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి కి రాష్ట్ర మంత్రివర్గానికి ఎమ్మెల్యేలకు మరి ముఖ్యంగా వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజుకి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్ననన్నారు.వర్గీకరణ విజయం మాదిగ అమరవీరులకు అంకితం అలాగే పోరాట వీరులుగా నిలబడ్డ ఎమ్మార్పీఎస్ శ్రేణులకు, యావత్తు మాదిగ జాతికి, అండగా ఉన్న సమాజానికి అంకితం అని తెలిపారు.దళితుల్లో ఎక్కువ భాగంగా ఉన్నది అందులోనూ పేదరికంలో ఉన్నది, వెనకబడిన జాబితాలో ఉన్నది, లబ్ధి పొందాల్సింది మాదిగలు మరియు ఉప కులాలె అని వారికీ వారి వారి జనాభా ధమాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు దక్కడం సంతోష దయాకం అన్నారు.ఎస్సి వర్గీకరణ ద్వారా ఎవరి వాటా వారు పొంది అన్నిరంగాల్లో ఉన్నతంగా ఎదుగుతారని అదేవిధంగా దళిత జాతుల్లో నూతన వెలుగులు నిండుతాయని ఆకాంక్షించారు. రిజర్వేషన్లను పెంచి వర్గీకరణ అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించిన సందర్భంగా ఆ రిజర్వేషన్లను పెంచి మాదిగ, మాదిగ ఉప కులాల జనాభా నిష్పత్తి ప్రకారం వాటాను అందజేయాలని కోరారు. ఎస్సి వర్గీకరణకు సహకరించిన అన్ని వర్గాల ప్రజలకి, అధికార యంత్రాంగానికి, మీడియా విభాగానికి, పోలీస్ వ్యవస్థకు, సంఘాలకు, విద్యార్థి, ఉద్యోగ, మహిళా సంఘాల బాధ్యులకు, కళానేతలకు, ప్రజాస్వామిక వాదులకు, మేధావులకు, శ్రేయోభిలాషులైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు. తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏద్దు సత్యనారాయణ,ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు తుల్లా రవి,ల్యాబర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు చిదు ముల్ల భాస్కర్,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,సంకినేని దేవేందర్ రావు, గుంటి కుమారస్వామి,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకంతం,నాయకులు మరుపట్లా సాయికుమార్, చిన్నాల దేవేందర్, ఎండీ వళిపాష, మైధం బుచ్చిమల్లు మడత రాములు,సరారాపు నిరంజన్, అకులపెల్లి చెరాలు,సంకినెని వెంకటేశ్వర్లు, సత్యనారాయణ,సంకీనేని కోమురుమల్లు ,తదితరులు పాల్గొన్నారు.





# నిరుద్యోగ యువతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

నిరుద్యోగులకు స్వయం ఉపాధి

6000 కోట్లతో రాజీవ్ యువ వికాస్

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహా ర్యాలీ

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

30 ఏళ్ల తర్వాత బీసీ రిజర్వేషన్ 42 శాతం బిల్లు

మండల కాంగ్రెస్ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి



సంగెం, మార్చి 19 మేజర్ న్యూస్ సూర్య : నిరుద్యోగ యువతకు కొండంత అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిస్తుందని సంగెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి అన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలో భారి ర్యాలీ నిర్వహించి చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద యువతకు 6000 కోట్లు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ లో కనీవిని ఎరగని రీతిలో ఒకే రోజు మూడు ఘనతలు రాజీవ్ యువ కిరణాలు 6000 కోట్లు కొత్త పథకం ప్రారంభం. 30 ఏళ్ల తర్వాత బీసీ రిజర్వేషన్ 42 శాతం బిల్లు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పిస్తుంది ఆమోదం చరిత్రలో నిలిచిపోయి రోజు అని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధిలో రాణించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు తో పాటు నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలను అందించి అండగా నిలుస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నిరంతరం యువత కోసం ఎన్నో కష్టాలు



ఎదుర్కొంటున్నారని,గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం యువతను విస్మరించిందని దుయ్యబట్టారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని మోసం చేసిన మోసగాళ్ళు బిఆర్ఎస్ నేతలు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువత సమస్యలను గుర్తించి ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తుందన్నారు. యువతకు పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి యువత అండగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్ ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ లు అచ్చ నాగరాజు నరసింహ నాయక్ ఆగపాటి రాజు ఇండ్ల రవి కంద కట్ల నరహరి సంధ్యా రాణి మండల నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# పేద ,బడుగు, బలహీన వర్గాలకు మేలు చేసే బడ్జెట్

## కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య

కాటారం, మార్చి 19, మేజర్ సూర్య న్యూస్: ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్ ఉందని కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ పేద వర్గాలకు మేలు చేయడంతో పాటు అభివృద్ధి, సంక్షేమానికి ఆర్థిక మంత్రి బట్టు విక్రమార్క బడ్జెట్లో అగ్ర తాంబూలం వేశారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా పేద ప్రజల సంక్షేమం కొరకు ఇంత భారీ మొత్తంలో నిధులు ఇవ్వడం ఇదే మొదటిసారి అని తెలిపారు. ఈ బడ్జెట్ తో రైతుల అభ్యున్నతి కొరకు, బడుగు బలహీన వర్గాల ప్రజలు, మహిళలు ఆర్థిక ఎదుగుదలకు ఉపయోగపడుతుందని. ఈ బడ్జెట్ తో రాష్ట్ర సంక్షేమ అభివృద్ధితో ముందుకు దూసుకెళుతుందని అన్నారు. ఈ బడ్జెట్లో వ్యవసాయానికి 24439 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి 40232 కోట్లు, వైద్య రంగానికి 12393 కోట్లు, మైనార్టీ కి సంక్షేమానికి 3591 కోట్లు, బీసీ సంక్షేమానికి 11405 కోట్ల నిధులు కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుకు, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుమ్మరి అశోక్, భూపెల్లి రాజు, ఆత్మకూరి కుమార్ యాదవ్, గడ్డం కొమరయ్య, బీరెల్లి మహేష్, మారుపాక రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులం విద్యార్థినిలకు కంటి పరీక్షలు



ఇనుగుర్తి, మార్చి 19, మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థుల ఆరోగ్యానికి రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం పూర్తి భరోసాను కల్పిస్తోంది. చదువుకునే పిల్లల్లో కనిపించే స్వల్ప అనారోగ్య లక్షణాలు దీర్ఘకాలిక వ్యాధులుగా మారకుండా ఉండేందుకు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఆర్‌బీఎస్‌కే వైద్య సేవలను అందిస్తుంది. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ కుమార్, ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ శివరామ్, డాక్టర్ సుభాషిని వైద్య బృందాల ఆధ్వర్యంలో బుధవారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి విద్యార్థినిలకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టిలోపం ఉన్న విద్యార్థినిలను గుర్తించి వారికి కళ్ళజోళ్ళను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయశ్రీ, వైద్య సిబ్బంది బిక్షపతి, కృష్ణకుమారి, సునీల్, సుమలత మరియు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకుఏర్పాట్లు పూర్తి

### మండల విద్యాశాఖ అధికారి రాందాస్

### పరీక్షా నిర్వహణ ఇన్విజిలేటర్లక అపాయింట్మెంట్ ఆర్డర్ల జారీ



నెల్లికుదురు మార్చి 19 మేజర్ న్యూస్(సూర్య) పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధమనిమండల విద్యాశాఖ అధికారి ఏ రామదాసు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోనిఎం ఆర్ సి కార్యాలయంమండల విద్యాశాఖ అధికారి రామదాసుపదవ తరగతిపరీక్ష నిర్వహణ ఇన్విజిలేటర్లఅపాయింట్మెంట్లను జారి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూమండలంలోని 9 పాఠశాలలనుండి358 మంది విద్యార్థులుమండల కేంద్రంలోని పరీక్ష కేంద్రాల అయినటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదర్శ పాఠశాలలోపరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఒక్కొక్క సెంటర్లో ఒక సిఎస్, ఒక డివో, పదిమంది ఇన్విజిలేటర్ల చొప్పున రెండు పరీక్షా కేంద్రాలలో మొత్తంగా 24 మంది విధులు నిర్వహిస్తారని అన్నారు. విద్యార్థులు పరీక్షఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుందనివిద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు హాజరుకావాలని అన్నారు. పరీక్ష సమయానికి ఐదు నిమిషాల వరకేపరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉంటుందని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తాగునీరు మరుగుదొడ్లు విద్యుత్తు వైద్య సదుపాయాలుఅందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బంది, మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ సుధాకర్, కంప్యూటర్ ఆపరేటర్ ఉపేందర్, మెసెంజర్ యాకయ్య పాల్గొన్నారు.


## అంబేద్కర్,పూలే మహాజన సంఘం

### జిల్లా అధ్యక్షుడిగా చింత వెంకన్న



మరిపెడ, మార్చి 19, మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాల, అంబేద్కర్ పూలే మహాజన సంఘం (ఏపీఎంఎస్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా చింత వెంకన్నను నియమిస్తూ ఆ సంఘం ఫౌండర్, వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మంతూరి ఆంజనేయులు, రాష్ట్ర అధ్యక్షుడు సుద్దాల శ్రీనివాస్ బుధవారం నియామక పత్రం అందించినట్లు చింత వెంకన్న ఓ ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా తనని నియమించినందుకు రెండు రాష్ట్రాల ఫౌండర్, వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు, మంతూరి ఆంజనేయులు, తెలంగాణ రాష్ట్ర, అధ్యక్షులు సుద్దాల శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# టీబీ వ్యాధికి క్రమం తప్పకుండా మందులు వాడాలి




### -జిల్లా వైద్య అధికారి డాక్టర్ జి మురళీధర్

### -కరపత్రాల ఆవిష్కరణ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి19, మేజర్ న్యూస్(సూర్య): టీబీ వ్యాధికి క్రమం తప్పకుండా మందులు వాడాలని జిల్లా వైద్య అధికారి డాక్టర్ జి మురళీధర్ అన్నారు. మార్చి 24వ తేదీన జరగబోయే టి.బి నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించు కొని రాష్ట్ర అధికారులు పంపించిన పోస్టర్లను కరపత్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ వ్యాధి క్రమం తప్పకుండా మందులు వాడితే పూర్తిగా నయమవు తుందని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలోని ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ , జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, టీబి ప్రోగ్రాం మేనేజర్ నీలిమ శ్వేత, కోఆర్డినేటర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత



మరిపెడ, మార్చి 19, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం వీరారం గ్రామ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మహబూబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జర్పుల విజయ్ నాయక్ విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరుపుల విజయ్ నాయక్ మాట్లాడుతూ పదో తరగతి చదువుతున్న విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఎదగాలని పై చదువులు మంచిగా చదువుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారు వారి కష్టం వృథా కాకుండా సమయపాలన పాటించి చదువుపై దృష్టి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ నిర్మల, వారితో పాటు ఉపాధ్యాయులు మధు , వెంకట్, అనిల్ కుమార్, వెంకన్న, వీరారం గ్రామ పంచాయితీ కార్యదర్శి రమేష్ నాయక్ వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్రయాదగిరి, యువనాయకులు అజ్మీరబావ్‌సింగ్ నాయక్, గోపి, రవి గ్రామనాయకులు యువకులు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# హెూరాహెూరీగా అంగడి పాట



### - అంగడి రూ.26.02లక్షలు

### - వేలంలో దక్కించుకున్న బానోతు కిషన్

### - ఏడాది పాటు టెండర్ కొనసాగింపు

మరిపెడ, మార్చి 19, మేజర్ న్యూస్(సూర్య): మరిపెడ మున్సిపాలిటీ అంగడి, తాయి బజార్ ఏడాదికి ఓపెన్ వేలం బుధవారం నిర్వహించగా కున్యతండాకు చెందిన మాజీ వార్డు కౌన్సిలర్ బానోతు కిషన్ రూ. 26.02లక్షలకు దక్కించుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ కే.నరేష్ రెడ్డి తెలిపారు. ఈ వేలం పాటలో నలుగురు పోటీ పడగా హెూరా హెూరీగా పాట కొనసాగింది. గతేడాది మొత్తం రూ. 14.36లక్షలు పలికిన టెండర్ వేలం ఈ సారి 12 లక్షలు అధికంగా పలకడంతో మున్సిపాలిటీకి కాస్తా ఆదాయం పెరిగింది. టెండర్ గెలుచుకున్న వారు మొత్తంలో 1/3 నగదు మునిసిపాలిటీకి వారం రోజుల్లో చెల్లించాల్సి ఉంటుందని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా తొలుత రూ. 3.58లక్షలు పాట దక్కించుకున్న ముందస్తుగా చెల్లించారని మిగత నగదు, తొమ్మిది చెక్కులు, స్టాంప్ డ్యూటీ ఛార్జీలు చెల్లించి వారంలోగా మున్సిపాలిటీకి అందిస్తే ఏప్రిల్ 1వ తేదీ నుంచి వారికి అప్పగిస్తామన్నారు. లేని పక్షంలో నిర్ణిత గడువు ముగిశాకా మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం ముందస్తుగా చెల్లించిన నగదు రీఫండ్ చేయటం ఉండదని, మళ్లీ టెండర్లను పిలవటం జరుగుతుందన్నారు.

## ఓపి పేషెంట్స్ యొక్క వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలి -జిల్లా వైద్యఅధికారి, డాక్టర్ మురళీధర్



మహబూబాబాద్, మార్చి.19,మేజర్ న్యూస్ (సూర్య):ఓపి పేషెంట్స్ యొక్క వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని జిల్లా వైద్యఅధికారి, డాక్టర్ మురళీధర్ సూచించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, డాక్టర్ మురళీధర్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న డేటా ఎంట్రీ ఆపరేటర్లు అందరికీ ఈ హెచ్ఎంఐఎస్ పోర్టల్ లో రోజువారి ఓపి పేషెంట్స్ యొక్క వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని, అదేవిధంగా పేషెంట్స్ యొక్క ఆరోగ్య వివరాలను వైద్యాధికారులు పరిశీలించిన వివరాలను నమోదు చేస్తూ, ల్యాబ్ వివరాలను తో పాటు మందుల వివరాలను కూడా పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ విజయకుమార్,డాక్టర్ శ్రవణ్ కుమార్, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్, డిపి ఓ నీలోహన, డి డి ఎం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్ల పంపిణీ



కేసముద్రం, మార్చి 19, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం పెనుగొండ జడ్పీ హైస్కూల్లో బుధవారం కేసముద్రం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ రూ.5వేలతో సమకూర్చిన పరీక్ష ప్యాడ్లు, పరీక్షా సామాగ్రిని పదో తరగతి విద్యార్థులకు ఎంఈఓ కాలేరు యాదగిరి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ లాంటి స్వచ్ఛంద సేవా సంస్థలు అందించే సహకారాన్ని పదో తరగతి విద్యార్థులు అందిపుచ్చు కొని ఉన్నత ఫలితాలను సాధించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు చేయూతనం దించడం అభినంద నీయమని అన్నారు. ఈ సందర్భంగా పదో తరగతి లో 10/10 జిపిఏ సాధించిన విద్యార్థులకు రూ.10వేలు ఇవ్వనున్నట్లు లయన్స్ క్లబ్ కోశాధికారి లక్కాకుల సత్యనారా యణ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.చంద్రశేఖర్,పాస్ట్ జెడ్సీ యర్నం శ్రీరాములు, క్లబ్ కోశాధికారి లక్కాకుల సత్యనారాయణ, సభ్యులు చింతా కరుణాకర్,మారం సమ్మిరెడ్డి, ఇంచార్జీ హెచ్ఎం అంజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన విద్యార్థులు



శాయంపేట, మార్చి 19, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో నాగార్జున స్కూల్ విద్యార్థులు ఇంటి నుండి ప్రతి సోమవారం గుప్పెడు బియ్యం సేకరణ కార్య క్రమంలో బాగంగా పొదుపు చేసిన యాబై కిలోల బియ్యాన్ని గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన రాయరాకుల లక్ష్మణ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నాగార్జున స్కూల్ విద్యార్థులు లక్ష్మణ్ ఆత్మ కు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబానికి మన ధైర్యం కలిగించాలని కోరారు. నాగార్జున స్కూల్ విద్యార్థులు చేసిన మంచి కార్యక్రమానికి గ్రామ ప్రజలు స్కూల్ యాజమాన్యాన్ని, విద్యార్థులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం చేయడం వల్ల నిరుపేద కుటుంబాలకు శ్రీరామ రక్ష గా నిలుస్తుందని ఇలాగే ముందుకు సాగాలని తెలుపుతూ,గ్రామ అభివృద్ధి కమిటీ మరియు గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు.

# బీసీ రిజర్వేషన్ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే



## ప్రజా పాలనలో చారిత్రాత్మక బిల్లుల ఆమోదం ముఖ్యమంత్రి ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం, హర్షాతిరేకాలు వ్యక్తం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు

పెద్దవంగర, మార్చి 19, (సూర్య న్యూస్)42% బీసీ రిజర్వేషన్ బిల్లు ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. బుధవారం అసెంబ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదింపజేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ముద్దసాని సురేష్ మాట్లాడుతూ బీసీ కుల గణన లో బీసీల 56 శాతంగా ఉన్నదని తేలగా,ఏ ప్రభుత్వం సాహసం చేయలేనటువంటి 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును సాధించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు వెన్నుదన్నుగా ఉన్నదని మరోసారి అన్నారు,ప్రజా పాలనలో ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ బిల్లును కూడా ఆమోదింపజేసి కేంద్రానికి పంపారని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, మార్కెట్ డైరెక్టర్ ముత్యాల పూర్ణచందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాను, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, మండల యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ, నాయకులు శ్రీనివాస్, శేఖర్, వినోద్, రామ్ చరణ్, లింగమూర్తి, వెంకన్న, సత్యం, జలాలుద్దీన్, అంజయ్య, యాకన్న, సోమన్న, ఉప్పలయ్య, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



కేసముద్రం,మార్చి 19, మేజర్ న్యూస్ (సూర్య):శాసనసభలో బీసీ రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,పీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అల్లం నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును చట్టసభలో ఆమోదం తెలపడంతో బడుగు బలహీన వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని నిరూపణ అయిందన్నారు.

కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తుందని మరోసారి రుజువైందని,ఎవరు చేయలేని సాహసాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపించారని అన్నారు. బీసీ బిల్లును కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని నాగేశ్వరరావు పేర్కొన్నారు.సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తున్నదని చెప్పడానికి బీసీ రిజర్వేషన్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లులను చట్టసభలో ప్రవేశపెట్టడమే నిదర్శనమని అల్లం నాగేశ్వర్ రావు అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కులగణన పూర్తి చేసి కాంగ్రెస్ చరిత్ర సృష్టించడమే కాకుండా దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని,దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని అల్లం నాగేశ్వర్ రావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణకు తొలి ముఖ్యమంత్రిగా దళితులను చేస్తానని చెప్పిన కేసీఆర్ గెలిచాక తానే గద్దెనెక్కి దళితులను అవమానించారని నాగేశ్వర్ రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి,మాజీ పిఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ జడ్పీటీసీ కదిరే సురేందర్,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు పోలేపాక నాగరాజు, ఎండి తాజోద్దీన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎండీ ఆయాబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి,చెడుపల్లి ఎలేందర్, షేక్ ముజ్జు, మహమ్మద్ నవాజ్ అహ్మద్, వీరన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు, పోలేపల్లి వెంకట్ రెడ్డి,రాము,వేణు, కొండ సురేష్, కొమురయ్య, సట్ల శ్రీను,మాజీ ఉప సర్పంచ్ భానోత్ వెంకన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు మూల భూలోక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గందసిరి వెంకన్న, పోకల శ్రీనివాస్,తరాల సుధాకర్, సామల నరసయ్య,బనిశెట్టి వెంకటేష్,బద్య,హనుమ, బాల,సుందర్ వెంకన్న, బాదవత్ సుమన్,బాలు, పిల్లి రమేష్, వెంకన్న, మామిడి శెట్టి మల్లయ్య, సారయ్య , అరుణ్, రఫీ,సిద్దు,అలీమ్,ఏకాంత చారి,సుధాకర్, గొట్టం రమేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయల వేతనం ఇవ్వాలి.. సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు..




కేసముద్రం,మార్చి 19, మేజర్ న్యూస్ (సూర్య): మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10 వేల వేతనం చెల్లించాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండలంలోని తాళ్లపూస పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని మధ్యాహ్న భోజన కార్మికులతో నిర్వహించిన సమావేశంలో జల్లె జయరాజు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు అనేక ఏండ్లుగా చాలీచాలని వేతనాలు తీసుకుంటూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఎంతో విజయవంతంగా నిర్వహిస్తున్నారని,వారికి కనీస వేతనాలు అమలు చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన తరువాత మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ. 10 వేల వేతనం ఇస్తామని చెప్పి సంవత్సర కాలం దాటుతున్న ఇప్పటికీ మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని అన్నారు. ఇప్పటికీ ఒక్కో పాఠశాలలో ముగ్గురు నలుగురు కార్మికులు ఉంటే వారికి నెలకు రూ. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎన్నికల ముందు చెప్పిన విధంగా మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10వేల వేతనం ఇవ్వాలని, వంట సామాగ్రి అందించాలని, వంటగ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని, వంటగదులు లేని పాఠశాలల్లో వంటగదులు నిర్మించాలని, పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో ముత్యాల యాదమ్మ,తీగల స్వాతి పాల్గొన్నారు.

## నిస్వార్థ కాంగ్రెస్ కార్యకర్తను కోల్పోవడం దురదృష్టకరం,, కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తోటకూరి శ్రీనివాస్



పెద్దవంగర, మార్చి 19, (సూర్య న్యూస్)మండలంలోని అవుతాపురం గ్రామంలో ఇటీవల మరణించిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎండి యాకూబ్ కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్ పరామర్శించి, ఓదార్చి 50 కేజీల బియ్యాన్ని మరియు 2500 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్వార్థ రాజకీయాలకు మారుపేరైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎండి యాకూబ్ ను కోల్పోవడం ఎంతో దురదృష్టకరమని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ,ప్రతి ఒక్కరు కార్యకర్త కుటుంబానికి అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన రవి, కోఆర్డినేటర్ కాసోజు సోమాచారి, బెల్లంకొండ బిక్షపతి, ఎండి ఒలిమియా, సత్తార్, యాకూబ్, షరీఫ్, వెంకన్న, రామకృష్ణ, మధు, రాజు, సత్తయ్య, సంపత్ పాల్గొన్నారు.

# రాజకీయ పలుకుబడితో పేద కుటుంబం పై దాడులు





- గత ఏడేళ్లుగా ఇదే గోస
- తన చేను సాగు చేసుకోనివ్వటం లేదు..
- నీటి సరఫరా పైపులు ధ్వంసం..
- ప్రశ్నిస్తే మూడేళ్లక్రితం దాడి..
- కేసు పెట్టినందుకు బెదిరింపులు
- న్యాయం చేయాలంటూ రైతు బాలాజీ ఆవేదన

మరిపెడ,మార్చి 19,మేజర్ న్యూస్(సూర్య):తన 25గుంటల భూమిని సాగు చేసుకోనివ్వకుండా, వ్యవసాయ క్షేత్రానికి వెళ్లా మార్గాలను మూసేసి దారివ్వకుండా మూడేళ్లుగా భూమిని పడవు పడేలా చేశారు..ప్రశ్నించినా,కేసు పెట్టినా తీరు మార్చుకోకుండా చంపుతామంటూ బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని దక్నా తండా రైతు బాలాజీ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.బాధిత రైతు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని దక్నా తండాకు చెందిన జాటోతు బాలాజీకి తండా పరిధిలో సుమారు 2.25ఎకరాల భూమి ఉంది. ఈ వ్యవసాయ భూమికి దారి వ్యవసాయ క్షేత్రాల నుంచి ఉంది.అయితే బాలాజీకి రెండు వైపులా సరిహద్దు కలిగిన అదే తండాకు చెందిన మరో రైతు ఏడేళ్లుగా తన పలుబడి ఉపయోగించి దారి ఇవ్వకుండా సరిహద్దులు మార్చి ఇబ్బందులకు గురిచేస్తున్నాడని బాధితులు తెలిపారు.ఈ క్రమంలోనే అనేక మార్లు గొడవలు జరగగా పెద్దమనుషుల సమక్షంలో కూడా పంచాయితీ చేసినా సదరు రైతు రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని దాటవేశాడని ఆరోపించారు. గతంలో తమ వ్యవసాయ క్షేత్రానికి విద్యుత్ కనెక్షన్ కోసం తెచ్చిన మెటీరియల్ కూడా ధ్వంసం చేశాడని ఆరోపించాడు.ఆ క్రమంలో ప్రశ్నించగా సదరు రైతు మరో ముగ్గురితో కలిసి జాటోతు బాలాజీ పై మూకుమ్మడిగా దాడి చేసి గాయపర్చగా పోలీసులు కేసు నమోదు చేశారు.కోర్టులో పేషీలు నడుస్తుండగానే మళ్లీ బెదిరింపులకు దిగుతూ తన వాటర్ పైపులైన్ ధ్వంసం చేశారని,తన గెట్టును దున్ని వారి భూ భాగంలో కలుపుకునేందుకు యత్నిస్తున్నారని ప్రశ్నిస్తే చంపుతామంటూ బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అంతే కాకుండా చేను గెట్టులో సదరు రైతు బావి ఉండగా వానాకాలంలో బావి అంచులు కూలుతూ సుమారు 3గుంటలు బాలాజీ చేను బావిలో కలిసిందని, సిమెంట్ అంచు చేయించుకోమంటే వ్యంగ్యంగా మాట్లాడుతూ తనను మనోవేదనకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు, పోలీసులు స్పందించి తమకు న్యాయం చేయాలని లేకుంటే చావే శరణమని బాధిత రైతు బాలాజీ,అతడి తల్లి కన్నీరుమున్నీరయ్యారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి



ఎంఈఓ కాలేరు యాదగిరి..

కేసముద్రం, మార్చి 19, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించిన ప్పుడు ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి, పెనుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాలేరు యాదగిరి అన్నారు. పెనుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం నిర్వహించిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఎంఈఓ కాలేరు యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ యాదగిరి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి పదో తరగతి,పాఠశాల విద్య అనేది జీవితంలో మర్చిపోలేని ఒక అనుభూతిని మిగులుస్తుందని అన్నారు. రానున్న వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు ఆయా విషయాలపై సూచనలు చేసి ఉత్తమ ఫలితాలు సాధించేలా మెలకువలు నేర్పారు.వీడ్కోలు సమావేశంలో విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించా యి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు అంజయ్య, ఉపాధ్యాయు లు గురునాధరావు, హుస్సేన్, వెంకటగిరి, శ్రీనివాస్ రావు, బీముడు, సత్యం, మల్లేశం, భాస్కర్, రవికుమార్, కిషన్, భాగ్యలక్ష్మి, వీరేందర్ విజయ్ చందర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**సునీత విలియమ్స్ కు శుభాకాంక్షలు**

అంతరిక్షంలో 9 నెలల పాటు కాలం గడిపి భూమి మీదకు వచ్చిన సునీత విలియమ్స్ కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెనుగొండ ఉపాధ్యాయులు విద్యార్థులు, గ్రామస్తులు చప్పట్లతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాలేరు యాదగిరి మాట్లాడుతూ..ఈ విజయంతో, మనం పెరిగేలా, శాస్త్రం, టెక్నాలజీ, సామాజిక మార్పు, ప్రేరణ, సమాజంలో సానుకూల మార్పులకు బలమైన ప్రేరణను ఇస్తుందని అన్నారు.పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు, జాతీయ వినూత్న విద్యాబోధనలో అవార్డు గ్రహీత డాక్టర్ వి.గురు నాధరావు మాట్లాడుతూ భూమి మీదకు సునీత విలియమ్స్ తిరిగి రావడం పట్ల, ఈ ఘట్టం ప్రపంచం మొత్తానికి ఒక మైలురాయని,అది కేవలం ఒక శాస్త్రీయ విజయంగా కాకుండా, ఒక సామాజిక, సాంస్కృతిక పాఠంగా కూడా ఉంటుందని,సునీత వంటి శాస్త్రవేత్తలు, అనేక అడ్డంకులను అధిగమించి, తమ స్వప్నాలను నిజం చేసుకుంటున్నారని,వారు ప్రపంచమంతటా మహిళ లందరికీ ఎంతో ప్రేరణను అందిస్తున్నారని అన్నారు. మహిళలు కూడా అంతరిక్ష అన్వేషణలో, శాస్త్రంలో, సాంకేతికతలో ముందు డుగు వేయగలరు అన్నది ఇది మిళితమైన సందేశం."అని తెలిపారు.

### బీసీ రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ
### - బిల్లు ఆమోదం పట్ల
### కెవిపిఎస్ హర్షం...
### - జిల్లా ఉపాధ్యక్షులు జిన్నాలచ్చయ్య



మరిపెడ,మార్చి 19,మేజర్ న్యూస్(సూర్య):ఎస్సీ వర్గీకరణ బిల్లుకు,బీసీ రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదం తెలపడం పట్ల కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) హర్షం వ్యక్తం చేసింది. బుధవారం ఆ సంఘానికి చెందిన జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన పేర్కొంటూ..బీసీలకు స్థానిక సంస్థల ల్లో విద్య ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్ కల్పిస్తూ అట్లాగే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం దాన్ని స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందిస్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు.ఈ బిల్లును దేశవ్యాప్తంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆ విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కేంద్రప్రభుత్వాన్ని కోరారు.బిజెపి పాలిత రాష్ట్రాలలో ఈ ప్రక్రియ ఎక్కడ కనిపించలేదని ఇప్పటికైనా బిజెపి ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని,ఈ బిల్లులపై చట్టబద్ధత కల్పించే బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.అట్లాగే ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ శాతాన్ని తీసుకువచ్చే విధంగా చూడాలని కోరారు.

## విద్యార్థులకు ఘనమైన వీడ్కోలు



తరిగొప్పుల మార్చ్ 19 మేజర్ న్యూస్ (సూర్య) తరిగొప్పుల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోతేదీ బుధవారం రోజున తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా నిర్వహించిన వీడ్కోలు సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బానోతు రవీందర్ అధ్యక్షత వహించారు. విద్యార్థులు ఆటపాటలతో హుషారెత్తించి, తమకు ఉపాధ్యాయుల పట్ల ఉన్న అభిమానాన్ని , గౌరవాన్ని చాటుకన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారిణి శ్రీమతి నెల్లుట్ల జానకి పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బానోతు రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని దాని సాధనకు కృషి చేయాలని, సమయాన్ని వృధా చేయకుండా,తమ విషయాల పట్ల కట్టుదిట్టమైన ప్రణాళికతో,నీతి,నిజాయితీ కలిగి పట్టుదల,క్రమశిక్షణ ,విలువలతో కూడిన విద్యను అభ్యసించినపుడే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని,పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో భయపడకుండ ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయులు చిరంజీవులు, పాఠశాల ఉపాధ్యాయులు పాలెపు విజయ, గాదె జోసెఫ్ బేబి, తాటిపల్లి పద్మ, ఆవుల అమర్నాథ్,దొంతుల శ్రీనివాస్,గూడ నాగరాణి, మారోజు కవిత శ్రీ,అజహర్ సుల్తానా, నాగవెల్లి అనిత, తెజావత్ శ్రీనివాస్, పుప్పాల సుమలత, ఎం రవి, పాకాల కుమారస్వామి, గొపగొని సంధ్య, జంగ బాబు,కౌడ లక్ష్మీనారాయణ, కన్నారపు అనూష తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తును నిర్ణయించేది విద్యార్థులే- హెచ్ఎం కళాధర్







పెద్దవంగర, మార్చి 19, (సూర్య న్యూస్)దేశ భవిష్యత్తును నిర్ణయించేది విద్యార్థులేనని అవుతాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కళాధర్ అన్నారు. మండలంలోని అవుతాపురం గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళాధర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, మీ ఫలితాలే రేపటి జీవితానికి రాజమార్గం వేస్తాయని సూచించారు. 9వ తరగతి మరియు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు వారి అనుభవాలను, తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని భావోద్వేగాలకు లోనై వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కొండ సృజన,ఉపాధ్యాయులు క్షీరసాగర్, రవికుమార్, గంగిశెట్టి రమేష్ కుమార్, రామ్మోహన్, రవి, శ్రీను, నరసింహారావు, వెంకటేశ్వర్లు, సింహాద్రి, నరసయ్య, మహబూబ్ అలీ, సురేందర్, సమ్మయ్య, సోమయ్య, రామతార, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**- ఎస్సీ వర్గీకరణ, బీసీలను రిజర్వేషన్ల పెంపుపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు**

**- బస్టాండ్ కూడలిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం**

**- చరిత్రలో నిలిచిపోయే నిర్ణయాలు తీసుకున్న సీఎం రేవంత్ అంటూ నినాదాలు చేసిన కాంగ్రెస్ శ్రేణులు**

కమలాపూర్ మార్చ్ 19 మేజర్ న్యూస్ సూర్య :- ఎస్సీ వర్గీకరణ, బీసీల రిజర్వేషన్ ల పెంపు చారిత్రాత్మక నిర్ణయమని బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బాలసాని రమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బాలసాని రమేష్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎస్సీ వర్గీకరణ, బీసీల రిజర్వేషన్ 42 శాతానికి పెంచిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని పేర్కొన్నారు. ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే వచ్చే ఎన్నికల్లో రిజర్వేషన్ల ప్రకారం ఎస్సీలకు, బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలన్నారు. ఎస్సీ, బీసీల అభ్యున్నతి కోసం ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల వ్యాప్తంగా మూడు రంగుల జెండా ను ప్రజలు గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, శంభునిపల్లి మాజీ సర్పంచ్ బొల్లం రాజిరెడ్డి, కమలాపూర్ మాజీ ఎంపీటీసీ డాక్టర్ మౌటం కుమారస్వామి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనుకరత్నం, పోడేటి బిక్షపతి, పైసా శరత్, పరశు రాములు, ఆడేపు శ్రీకాంత్, శనిగరపు రమేష్, వంటాల రాజిరెడ్డి, పుల్ల శోభన్ బాబు, పుల్ల సునీల్, ఓదెలు, శనిగరపు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దృష్టిలోపాలుసవరించడంలో ఆర్బీఎస్కే ముందుంటుంది-వైద్యాధికారిణి రమ్య

### ఏడుగురు విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ

నెల్లికుదురుమార్చి19 మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థుల భవిష్యత్తుకు దృష్టిలోపాలుకారణం కాకుండా సవరించడంలోరాష్ట్ర బాలస్వస్త్య కార్యక్రమం ముందుంటుందని వైద్యాధికారిణి రమ్య అన్నారు.బుధవారం ఆర్ బి ఎస్ కే తోరూర్ టీం ఆధ్వర్యంలో మండలంలోనికేజీబీవీ పాఠశాలలోనలుగురు విద్యార్థులకు,ఆదర్శ పాఠశాలలోఇద్దరు విద్యార్థినిలకు,జడ్పీహెచ్ఎస్ మునిగలవీడులోఒక విద్యార్థికి మొత్తంగా ఏడుగురు విద్యార్థులకు కళ్లద్దాలను పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూఆర్ బి ఎస్ కెతొర్రూరు టీం గతనెలలోచేసిన స్క్రీనింగ్ పరీక్షలలోఅవసరమైన విద్యార్థులకుకళ్లద్దాలు పంపిణీ చేశారని అన్నారు. విద్యార్థులభవిష్యత్తుకు దృష్టిలోపం కారణం కాకూడదని,వారి భవిష్యత్తు ప్రయోజనకరంగా ఉండాలంటేదృష్టి చాల అవసరమనిఅన్నారు.ఈ కార్యక్రమంలోడాక్టర్ అశోక్,రేణుక,నిర్మల, అక్షిత,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ





నడి కూడ మార్చి 19 మేజర్ న్యూస్ సూర్య:నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించగా విద్యార్థులు ఉపాధ్యాయులు గా మారి తరగతి గదులలో విద్యాబోధన చేశారు. అనంతరం ఉపాధ్యాయులుగా ఉన్న విద్యార్థులు సమావేశంలో మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది సమాజంలో విలువలతో కూడుకొని ఉన్నదని, ఉన్నత మైనదని అన్నారు. గురువు లేని విద్య గుడ్డి విద్య అనే కూడా అన్నారు.ఒక డాక్టర్, లాయరు, పోలీస్, కలెక్టర్, రాజకీయ నాయకులు, తయారు కావాలంటే గురువు దగ్గర చదువు తీసుకోవాల్సిందే అని అన్నారు. మేము ఒకరోజు ఉపాధ్యాయులుగా పని చేయడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వయం పరిపాలన దినోత్సవం లో ప్రధానోపాధ్యాయులుగా ముష్కే గగన్ వాల్మీకి, ఉపాధ్యాయులుగా సురుగుల నవ్య శ్రీ, శనిగరం చరణ్, కట్ల హిమాన్షు రెడ్డి, మామిడాల విశ్వతేజ రెడ్డి, దుబ్బాకుల వశిష్ట భార్గవ, తోకల నవనీత్ రెడ్డి, గోగుల జస్వంత్ రెడ్డి, కందికట్ల హర్షిత్,సోలంకి జస్మిత, గరిడే శ్రీనిత, తాళ్లపల్లి శ్రీనిధి,పూసాల అభిజ్ఞ,తాళ్లపల్లి శరణ్య, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, మేకల సత్యపాల్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్ బీముడి లక్ష్మీ, నందిపాటి సంధ్య ఐఆర్పి రమేష్ పాల్గొన్నారు.

## గూడూరు తహసీల్దార్ కార్యాలయంలో కూల్ వాటర్ రెఫ్రిజీరేటర్ ను ప్రారంభించిన తహసీల్దార్ శ్వేత



గూడూరు మార్చి 19 మేజర్ న్యూస్ ( సూర్య ): మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న బెజ్జం భరత్ కుమార్ తన తండ్రి కీ. శే. శ్రీ బెజ్జం వెంకన్న మొదటి వర్ధంతి సందర్భంగా తన తండ్రి జ్ఞాపకార్థం తన సోదరుడు కీ. శే. బెజ్జం రంజిత్ కుమార్ కేసముద్రం వీఆర్ఏ పేరున స్థాపించిన రంజిత్ సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కూల్ వాటర్ రిఫ్రిజిరేటర్ ను తహసీల్దార్ శ్వేతా రిబ్బన్ కట్ చేయగా డిప్యూటీ తహసిల్దారు కోమల స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు అనంతరం తాసిల్దారు శ్వేత మాట్లాడుతూ కార్యాలయం కు వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు, ఎండాకాలం దృశ్య దాహార్తి తీర్చుకోవడం కోసం కూల్ వాటర్ రెఫ్రీజీరేటర్ ను ఇవ్వడం జరిగిందని భరత్ భవిష్యత్తు లో తన తండ్రి పేరా మరిన్ని సేవ కార్యక్రమాలు చేయాలనీ అన్నారు ఈ కార్యక్రమం లో మండల గిర్దవార్లు మల్లయ్య, శభానా బాను, ఏ ఎస్ ఓ సుమలత, జూనియర్ అసిస్టెంట్ లు నారాయణ, రమ, సమ్మయ్య, అర్షద్, రికార్డ్ అసిస్టెంట్ లు మహేష్, చరణ్, అటెండర్స్ సమ్మయ్య, వీరయ్య, సాలమ్మ, ఆపరేటర్ నరేష్, కార్తీక్, వసంత తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ విజయం మాదిగ అమరవీరులకు అంకితం





**- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం**

**- మాదిగ గడప లలో అంబేద్కర్ ఫోటోతో పాటు మందకృష్ణ మాదిగ ఫోటో పెట్టుకోవాలి.**

**- అంకిల్ల రాజు మాదిగ**

కమలాపూర్ మార్చ్ 19 మేజర్ న్యూస్ సూర్య :- మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30 సంవత్సరాల పోరాట ఫలితమే ఈ ఎస్సీ వర్గీకరణ అని వర్గీకరణ విజయం మాదిగ అమరవీరులకు అంకితం చేస్తున్నామని ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ముత్యాల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సందర్భంగా అంకిల్ల రాజు మాదిగ మాట్లాడుతూ మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టం అసెంబ్లీ మొత్తం ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం పట్ల మాదిగ జాతి హర్షిస్తోందన్నారు. 30 సంవత్సరాలుగా ఎన్నో అవరోధాలు,ఆటంకాలు, నిర్బంధాలు, కుట్రలు చేసిన తట్టుకొని నిలబడి మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రజాక్షేత్రంలో అడుగడుగున ప్రభుత్వాలను నిలదీస్తూ ఉద్యమాలు చేశామన్నారు. మందకృష్ణ మాదిగపై అవాకులు చెవాకులు పేల్చిన బుద్ధిహీణులకు ఇది చెంపపెట్టు అని అన్నారు. నేను మాదిగ అని చెప్పుకోవడానికే ఇబ్బంది పడే రోజుల నుండి నేను మాదిగ అని గల్లా ఎగురేసుకుని తిరిగే స్థాయికి మంద కృష్ణ మాదిగ తీసుకువచ్చారు అని కొనియాడారు. రెడ్లు, వెలమ సోదరుల లాగే మాదిగలు కూడా వారి పేరు పక్కన మాదిగ అని పెట్టుకోవాలన్నారు. ఆనాడు ఉన్నత కులాలతో కొట్లాడి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిమ్న జాతుల కోసం హక్కులను సాధించారని ఇప్పుడు ఎస్సీ ఉప కులాలలో ఎవరి వాటా వారికి దక్కాలనే సంకల్పంతో మందకృష్ణ మాదిగ పోరాటం నిర్వహించి ప్రభుత్వాలను, ప్రతిపక్షాలను ఒప్పించి వర్గీకరణ అమలకు కృషి చేశారని ఈ ఇద్దరు పోరాట యోధుల చిత్ర పటాలను మాదిగ గడప లలో పెట్టుకోవాలన్నారు. వర్గీకరణకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ మాదిగ, జిల్లా కార్యదర్శి శనిగరపు రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఇసంపెల్లి రమేష్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి మాదిగ, మండల కార్యదర్శి రాజుకుమార్ మాదిగ, మండల సీనియర్ నాయకులు నద్దునూరి ప్రసాద్ మాదిగ, జయరాజు మాదిగ, సమ్మయ్య మాదిగ, జన్ను రమేష్ మాదిగ, కొయ్యడ సునీల్ మాదిగ, శనిగరపు రాజు కుమార్ మాదిగ, జన్ను సది మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నడికుడలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం..





**బీసీలకు 42 శాతం కేటాయిస్తూ అసెంబ్లీలో ఆమోదించడం హర్షనీయం**

**రాష్ట్ర అభివృద్ధికి మారుపేరు సీఎం రేవంత్ రెడ్డి**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్**

నడికుడ మార్చి 19 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల, జన గణన సర్వే అనుగుణంగా బీసీలకు 42% వాట విద్యా, ఉపాధి, రాజకీయ అవకాశాలు కనిపిస్తూ, ఎస్సీ వర్గీకరణ ఈ రెండింటిని అసెంబ్లీలో బిల్లు ఆమోదింప చేసినందుకు పరకాల శాసనసభ సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేయడం జరిగింది. సందర్భంగా మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో కని విని ఎరగని రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంవత్సరాల వర్గీకరణ ఆకాంక్షను మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలోనే అత్యధికంగా సంక్షేమ పథకాలను ప్రజలకు ఇస్తూ ప్రజల సంక్షేమమే తన సంక్షేమంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడికుడ మండల ప్రధాన కార్యదర్శి డా మహల్ రావు నడికుడ మండల సమన్వయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, మహిళా కమిటి సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ... టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గొట్టే అజయ్...





పరకాల రూరల్ మార్చి 19 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం నాగారం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థినీ విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలలో గ్రామానికి పేరు వచ్చేలా పరీక్షలు రాయాలని టిఆర్ఎస్వి పరకాల మండల అధ్యక్షులు గొట్టే అజయ్ విద్యార్థినీ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పడం జరిగింది. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులు అందజేయడం జరిగింది. విద్యార్థులు ఎగ్జామ్స్ లో మెరిట్ మార్క్స్ సాధించి స్కూలుకు మరియు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు టిఆర్ఎస్వి పరకాల మండల అధ్యక్షులు గొట్టే అజయ్ పోతరాజు మనోజ్ అల్లే రాజ్ కుమార్ (మైఖేల్) బండారి రవికుమార్ పాల్గొనడం జరిగింది.

## పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు -దామెర ఎంఈఓ రాజేష్ కుమార్



దామెరమార్చి 19 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని అన్ని యాజమాన్యాలనుండి పదహారు పాఠశాలల్లో మొత్తం పదో తరగతి విద్యార్థుల సంఖ్య ఐదు వందల యాభై ఒకటి గా ఉంది. వీరిలో రెండు వందల ఇరవై మూడు మంది విద్యార్థులను దామెర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు వందల పందొమ్మిది మంది విద్యార్థులనుఆత్మకూరు మండలంలోని మూడు పరీక్షా కేంద్రాలలో కేటాయించడం జరిగింది. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు సరిపడా ఫర్నిచర్ ను త్రాగునీరు కోసం కూల్ వాటర్ క్యాన్లను, తరగతి గదుల్లో లైటింగ్ కోసం ట్యూబ్ లైట్లు మరియు ఫ్యాన్ లను ఏర్పాటు చేయడం జరిగింది. బందో బస్తు కోసం స్థానిక పోలీస్ శాఖ ను కోరడం, అలాగే శాంతి భద్రతల కోసం స్థానిక మండల తాసిల్దార్ కి సమాచారం అందజేయడం జరిగిందని,ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నకారణంగా విద్యార్థులకు ఆరోగ్యరీత్యా స్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్ ని వినియోగించుకోవడం జరుగుతుందని,పరీక్ష నిర్వహణ సమయంలో చుట్టుప్రక్కల జిరాక్స్ షాపులను మూసివేయాలని తెలియజేయడం జరిగిందని,పరీక్షలను విద్యార్థులందరూ స్వేచ్ఛాయిత వాతావరణంలో పరీక్షలు రాసేలాగా చూస్తున్నామని గత మాదిరి జవాబుఇరవై నాలుగు పేజీల బుక్ లెట్ ను ఇవ్వడం జరుగుతుందని, దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పించామని,పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగిందని పరీక్షలు ఉదయంతొమ్మిది గంటల ముప్పై నిమిషాల నుంచి పన్నెండు గంటల ముప్పై నిమిషాల వరకు జరుగుతాయి. కాబట్టి దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఒక గంట ముందే పరీక్ష హాల్ కు చేరుకునే లాగా చర్యలు చేపడుతున్నామని ఎక్కడైనా విద్యార్థులకు హాల్ టికెట్లు అందనట్లయితే ఆన్లైన్లో నుండి హాల్ టికెట్ ను తీసుకొని పరీక్షలకు హాజరు కావచ్చు అని తెలియజేయడం జరిగిందని ఎంఈఓ రాజేష్ కుమార్ తెలిపారు.

# కమ్యూనిటీ హాల్ గ్రంథాలయంకు భూమి పూజ





### ఆడహ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మాణానికి ముందడుగు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన కార్పొరేటర్ పల్లం పద్మ రవి

వరంగల్ , మార్చి 19 మేజర్ న్యూస్(సూర్య)వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్లో కమ్యూనిటీ హాల్ గ్రంథాలయంకు స్థానిక కార్పొరేటర్ శ్రీమతి పల్లం పద్మ రవి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండ సురేఖ మురళీధర్ రావు సహకారంతో నిర్మానానికి పునాది పడిందని అన్నారు. వీలైనంత త్వరలో ఎలాంటి ఆటంకం లేకుండా పూర్తి చేస్తామని స్థానిక ప్రజలకు అందుబాటులో తెస్తామని కమిటీ సభ్యుల సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. డివిజన్ అన్ని విధాల అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్తామని విద్యార్థులకు విద్యావంతులకు నిరుద్యోగులకు అందరికీ అందుబాటులో ఉండే విధంగా గ్రంథాలయాన్ని త్వరగా నిర్మించి అందరికీ అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కత్తెరసాల వేణుగోపాల్ మునిసిపల్ అధికారులు ఏఈ ముజామిల్, గ్రంథాలయ కమిటీ సభ్యులు చిలువేరు రవిందర్, ఆడెపు జగన్, పరదేశి రాజేష్, పిట్ట సత్యనారాయణ, కోమాకుల సత్యనారాయణ డివిజన్ అధ్యక్షులు సందీప్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ ఆమోదం





### పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

వరంగల్ ప్రతినిధి మార్చి19 మేజర్ న్యూస్(సూర్య)గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంగణం లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు మాదిగ ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా ఇన్చార్జి పల్లె ఉదయ మాదిగ అధ్యక్షతన జరుగు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఇన్చార్జి రాష్ట్ర నేత బిర్రు మహేందర్ మాదిగ హాజరైయ్యారు. అనంతరం అతను మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలం మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వలన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని అన్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. టపాకాయలు పేల్చి సంబరాలు నిర్వహించారు. మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ పోరాటం లేదని,తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడం ద్వారా 30 ఏళ్ల మాదిగల కల నెరవేరిందని అన్నారు. డా.అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్లు అందిస్తే మంద కృష్ణ మాదిగ ఆ రిజర్వేషన్లను దళితుల్లోని అన్ని కులాలకు అందిస్తున్నారని అన్నారు. న్యాయమైన లక్ష్యం కోసం పోరాటం బలంగా చేస్తే ఏనాటికైనా విజయం వరిస్తుందని ఎమ్మార్పీఎస్ ఉద్యమం రుజువు చేస్తుందని అన్నారు. మాదిగ అమరుల త్యాగాలు ఉద్యమం లక్ష్యం వైపు సాగేలా నడిపించాయని, అమరులకు జోహార్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం సహకరించిన అన్ని పార్టీలకు,సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎస్పి రాష్ట్ర నేతలు కందికట్ల విజయ్ మాదిగ,తడుగుల విజయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాల్లా రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు గోలీ సుధాకర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వరంగల్ మండల ఇన్చార్జి ఇసంపెల్లి రాజు మాదిగ, మున్సిపాలిటీ ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు బోట్ల రమేష్ మాదిగ సీనియర్ నాయకులు,రాజారపు భాస్కర్ మాదిగ, విల్సన్ మాదిగ,మంద సుమలత మాదిగ,చుక్క మహేందర్ మాదిగ,నాయకులు బోట్ల రమేష్ ,రాజారపు భాస్కర్, జెరిపొత్తుల అనిల్ మాదిగ రేనుకుంట్ల నెల్సన్ మాదిగతదీతరులు పాల్గొన్నారు.

# రిటైల్ మార్కెట్ లో చేపల నిర్వహణ పై అవగాహన కార్యక్రమం

వరంగల్ టౌన్, మార్చి19 మేజర్ న్యూస్(సూర్య)రిటైల్ మార్కెట్లలో చేపలు మరియు చేపల ఉత్పత్తుల పరిశుభ్రత నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రం లో నిర్వహించారు. పి. వి. నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు నందు రిటైల్ మార్కెట్లలో చేపలు మరియు చేపల ఉత్పత్తుల పరిశుభ్రత నిర్వహణ పై ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని జాతీయ మత్స్య అభివృద్ధి మండలి హైదరాబాద్ వారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్. ఆర్. అరుణ జ్యోతి, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త మాట్లాడుతూ రిటైల్ మార్కెట్లలో నాణ్యమైన చేపలను ఏ రకంగా కొనుగోలు చేయాలో వివరించారు. రిటైల్ మార్కెట్లలో చేపల ఉత్పత్తులను ఏ రకంగా నిల్వ చేయాలో మహిళా రైతులకు తెలియజేశారు. అనంతరం డాక్టర్ జి.గణేష్ మత్స్యశాస్త్రవేత్త మాట్లాడుతూ చేపల పట్టుబడికి ముందు, తరువాత మరియు కొనుగోలు సమయంలో పాటించాల్సిన పద్ధతులు , అదేవిధంగా రవాణా సమయంలో చేపల నాణ్యత కోల్పోకుండా తగు జాగ్రత్తలు పాటించి అధిక లాభాలు పొందాలని మత్స్యకార మహిళలకు సూచించారు. చేపలు, చేపల విలువ ఆధారిత ఉత్పత్తులను రవాణా, ప్యాకింగ్ చేసే సమయంలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తల గురించి మత్స్యకార మహిళలకు తెలిపారు. వివిధ రకాల విలువ



ఆధారిత చేపలు ఉత్పత్తులైన చేప పచ్చళ్ళు, కట్లెట్స్, ఫింగర్స్, బాల్స్ వంటి వాటిని ఏ విధంగా తయారు చేయాలి,నిల్వ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మత్స్యకార మహిళలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. సి. హెచ్. సౌమ్య, వ్యవసాయ శాస్త్రవేత్త, అనుష పటేల్ పీహెచ్డీ స్కాలర్,టి. భార్గవి యంగ్ ప్రొఫెషనల్,మత్స్యకార మహిళలు పాల్గొన్నారు.

## పదవ తరగతిపరీక్షలలో విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని పొందాలి

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి**

**విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీచేసిన వేంచారిటబుల్ ట్రస్ట్.**



నెల్లికుదురుమార్చి19 మేజర్ న్యూస్(సూర్య) పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని పొందాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి అన్నారు.బుధవారంమండల కేంద్రంలోనిప్రభుత్వ ఉన్నత పాఠశాలలోపదవ తరగతి విద్యార్థులకు వేం చారిటబుల్ ట్రస్ట్ఆధ్వర్యంలోమండల విద్యాశాఖ అధికారి రాందాస్ అధ్యక్షతనకాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి ప్యాడ్లు, పెన్నులు పెన్సిల్లు పంపిణీ చేశారు.మండల విద్యాశాఖ అధికారితో కలిసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూవిద్యార్థులు సంవత్సరం మొత్తం చదివిన చదువులుపెద్దగా నేర్పుతో పరీక్షలురాసిఅత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని పొందాలని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తుకు పదవతరగతిపరీక్షలుపునాదిఅని విజయవంతంగా ఈ పునాదిని నిర్మించుకొని లక్ష్యసాధన చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రభాకర్ గౌడ్,మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు,నెల్లికుదురు మండల టౌన్ అధ్యక్షులు రత్నపురపు యాకన్న,గూగులోతు వెంకన్న,కిషన్ నాయక్,తోట యాకన్న,ఆకుల కొమురెల్లి,మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్,పెరుమాండ్లజగన్ బాబు,కార్తీక్,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది



దేవరుప్పుల మార్చి 19 మేజర్ న్యూస్ (సూర్య):మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం దేవరుప్పుల మండల కార్యాలయంలో అటెండర్ గా పని చేస్తున్న బాకి రేణుక భర్త బాకి ఉప్పలయ్య ఇటీవల మరణించగా బుధవారం దేవరుప్పుల మండల ఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగులు వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు అందరు కలిసి వారి ఇంటికి వెళ్లి బాకి ఉప్పలయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయంగా 12 వేల రూపాయలు బాకీ రేణుక కు అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో ఏపీఓ శ్రీనివాస్ ఈసీ మోహన్ టిఏ నరసింహా యాదగిరి శ్రీ వెంకటేశ్వర్లు ఫీల్డ్ అసిస్టెంట్ యాకయ్య లచ్చిరాం ధర్మాజీ భూపాల్ మండలంలోని టెక్నికల్ అసిస్టెంట్లు వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు ఆర్థిక సహాయం అందజేసిన వారిలో మిగతావారు కూడా ఉన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై హర్షం



**సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం**

**అన్ని వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం**

**- బీసీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్ యాదవ్**

దేవరుప్పుల మార్చి 19 మేజర్ న్యూస్ (సూర్య):కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బీసీ బిల్లుకు చట్టసభలో ఆమోదం తెలిపినందుకు దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ దేవరుప్పుల పార్టీ కార్యాలయం ఆవరణలో మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు బీసీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశంలో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపడం పై సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అదేవిధంగా ఇందుకు కృషిచేసిన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ ఏ నిర్ణయం తీసుకున్న చారిత్రాత్మకమే అని కాడబోయిన గణేష్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందంటే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న యాదవ్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య సజ్జన్ నాయక్ విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్, సీనియర్ నాయకులు ఉప్పుల సురేష్ బాబు, కాసారపు ధర్మారెడ్డి, ఓడపెల్లి రవి, తోటకూరి పాండు కృష్ణ, భాగాల మాలతీ రెడ్డి, బానోతు రామచంద్రు నాయక్ ఎండి గులాం రసూల్ ఆవుల సూరంజాన్ రెడ్డి, పారుపల్లి శ్రీను, గుగులోత్ రాజేందర్, గూగులోతు నరేందర్,కొండ మల్లారెడ్డి, కునుసోతు సావిత్రి, ధరావత్ శ్రీను, నునావత్ నర్సింహ, బానోత్ వెంకన్న, భూక్యా యదన్న, బానోత్ శ్రీను, పురుషోత్తం కృష్ణ, ఉప్పునుతుల సురేష్, ఇనుముల నర్సయ్య, ఇనుముల సోమయ్య, బోడ శంకర్, కూకట్ల కొమురయ్య, బానోత్ సోమన్న, ధరవాత్ యాకన్న, తీగల వెంకన్న, పసునూరి సుధాకర్, నల్ల పవన్ కళ్యాణ్, మాదారపు కృష్ణ, పనుగంటి కిరణ్, బట్ట సందీప్, నల్ల యాదగిరి, దౌపాటి రవి, దౌపాటి నర్సయ్య, ఓడపెల్లి పుల్లయ్య, పల్లపు రవి, లోడంగి అశోక్, మాసంపెల్లి సాత్విక్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడన్నల చలో జనగామ ను విజయవంతం చేయాలని పిలుపు





**- గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు బూడిద ప్రశాంత్ గౌడ్**

దేవరుప్పుల మార్చి 19 మేజర్ న్యూస్ (సూర్య):బుధవారం గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు బూడిద ప్రశాంత్ గౌడ్ చేతుల మీదుగా దేవరుప్పుల మండల కేంద్రంలో గౌడ నాయకులచే గౌడ ఐక్య సాధన సమితి ఆధ్వర్యంలో 21న జనగామ చౌరస్తాలో నిర్వహించే దీక్ష సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని మార్చి 21 న జనగామ జిల్లా కేంద్రం చౌరస్తాలో జరిగే దీక్షను విజయవంతం చేయాలని గౌడన్నలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి జనగామ జిల్లా అధ్యక్షులు తండా రమేష్ గౌడ్ రాష్ట్ర నాయకులు పోడిశెట్టి వెంకన్న మండల నాయకులు మొలుగురి సోమనర్సయ్య కారుపోతుల మల్లయ్య, కారుపోతుల మహేష్, గోడిశాల మల్లేష్,రేణుక, కారుపోతుల శ్రీను, సారంగపాణి,అయిలయ్య అంబాల యాకన్న గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 163సెక్షన్ అమలు

**-జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**

**-జిల్లా వ్యాప్తంగా 46 సెంటర్లలో 8,194 మంది విద్యార్థులకు పరీక్ష**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 19,మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ బుధవారం ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.